# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine from
The Telugu Fine Arts Society

తెలుగు కళా సమితి వారి
సారస్వత పత్రిక

http://www.tfas.net http://www.TeluguJyothi.com Jan – Feb 2012
















# DENTISTRY FOR THE ENTIRE FAMILY

Member of ADA, NJDA & AEGD

## DENTAL ILLUMINATIONS

### Madhavi V. Kadiyala DDS & Associates

### General and Cosmetic Dentistry

- Digital Radiography X-Ray with Less Radiation
- Oral Hygiene, Sealants. Fluoride
- Bonding, Porcelain Veneers & Lumineers
- Teeth Whitening
- Periodontal Treatment
- One Visit Root Canals
- Metal Filling Replaced with White Restorations
- Surgical & Non Surgical Extractions
- Porcelain Crowns, Bridges & Complete Dentures

**Walk-ins & New Patients Welcome    Most Insurance Plans Accepted**

**Please Call For Appointments at Two Convenient Locations**

660 Princeton Meadows
Shopping Center,
Plainsboro Road
**Plainsboro, NJ 08536**
609-275-9688

Hopewell Crossing
800 K Denow Road
(Next to Stop & Shop)
**Pennington, NJ 08534**
609-303-0571

# PLAINSBORO PRINCETON MEDICAL ASSOC.

**Dr. Aruna Chakrala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Sureka Reddy, MD**
BOARD CERTIFIED FAMILY MEDICINE

**Dr. Sangeeta Buddala, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

**Dr. Pramila Veera Swamy, MD**
BOARD CERTIFIED INTERNAL MEDICINE

***OPEN 7 DAYS A WEEK!***

Blood Draws • 2D Echo Cardiograms • EKG • All Immunization Including Travel Vaccines • Minor Skin Procedures Including Wart Removals, ***LASER SERVICES,*** Dietician, Diabetic Management, Joint Injections, Pap Smears

666 Plainsboro Road, Suite 1020 • Plainsboro, NJ 08536

***CALL TODAY 609-799-5000***

**OFFICE HOURS: MON-FRI 8AM-8PM, SAT & SUN 8AM-2PM**
**LANGUAGES: ENGLISH, TELUGU, HINDI, MARATHI, SPANISH**
**AGE GROUPS : 8 YEARS & ABOVE**

# తెలుగు కళా సమితి

**The Telugu Fine Arts Society, Inc**

(A tax exempt and not for profit corporation)

16 St. James Street, Monroe Twp, NJ 08831

# తెలుగు జ్యోతి

సంపుటి: 29 సంచిక: 1

జనవరి – ఫిబ్రవరి 2012



**Board of Trustees**
**April 2010 – March 2012**

**President**
***Anand Paluri***
16 St. James Street
Monroe Twp, NJ 08831
(732) 656-1913
president@tfas.net

**Vice-President**
***Girija Kolluri***
4 Stonemeadow Ct
Plainsboro, NJ 08536
(609) 799-6303
vicepresident@tfas.net

**Secretary**
***Manju Bhargava***
54 Erie Ave
Rockaway, NJ 07866
(973) 983-0596
secretary@tfas.net

**Treasurer**
***Suresh Makam***
13 Alexis Lane
Edison, NJ 08820
(732) 494-1370
treasurer@tfas.net

**Annual Events**
***Usha Akella***
(908) 203-1060
events@tfas.net

**Youth Services**
***Bindu Madiraju***
(732) 609-1836
youth@tfas.net

**Membership Services**
***Vasant Naidu Tanna***
(732) 319-8155
membership@tfas.net

**IT Services**
***Anantha Sudhaker Uppala***
(908) 251-5330
info@tfas.net

**Community Affairs**
***Jayanarayana Kureti***
(919) 667-8040
community@tfas.net

**Advisors**
***Dr. Satyaveni Rao***
***Mr. Damodar Gedala***
***Dr. Murty Bhavaraju***

**Founder Editor:**
**Late Kidambi Raghunath**



**Editor: Murty P. Bhavaraju**, Phone (908) 252-9434

Mail articles to: 231 Marcia Way, Bridgewater, NJ 08807 or murty.bhavaraju@gmail.com

**Associate Editors: Anantha Sudhaker Uppala; Diwakar Peri** - Production Support; **Radha Kasinadhuni** - Essays & Community News; **Syamaladevi Dasika** - Stories; **Dr. Vaidehi Sasidhar** – Poems.

**Members of the Editorial Committee:** Jayanarayana Kureti


## మామాట

"శైశవేభ్యస్థ విద్యానాం యౌవనే విషయేషిణాం
వార్ధకే ముని వృత్తీనాం యోగే నాంతే తనుత్యజాం"

పైమాటలు మన భారత జీవన విధానాన్ని సంక్షిప్తంగా పరిచయం చేస్తాయి. చిన్నతనంలో జ్ఞాన సముపార్జన, యుక్తవయస్సు వచ్చాక విత్త సముపార్జన, విషయాసక్తి, ముసలితనంలో వానప్రస్థాశ్రమం తో మునివృత్తి , అంతమందు యోగ బలం తో మహాభి నిష్క్రమణం - మన భారతీయ జీవన మూల సూత్రాలు. అయితే ఈ జీవన విధానం మునివాటికలకు, సంక్షిప్త జానపదాలకు నప్పుతుందేమో గాని పాశ్చాత్య నాగరికతా భూయిష్ట మయమైన జనా-రణ్యాలకు సరిపోలదు. వానప్రస్థాశ్రమానికి బదులు సమాజం లోనే వుంటూ మన జీవన విధానాన్ని, సంస్కృతిని, మరియు దశాబ్దాలుగా సముపార్జించిన జ్ఞానాన్ని తరువాతి తరాలకి అందించాల్సిన బాధ్యత ఈ దేశం వచ్చిన మొదటితరం పైవుంది. ఈవిషయాన్ని గురించి డా. యేలూరిపాటి ఆంజనేయశర్మ గారు తమ వ్యాసం “జానప్రస్థం” లో ( పుట 37-38) సవివరం గా చర్చించారు. భారత దేశం లో దీనదయాళ్ రీసెర్చ్ ఫౌండేషన్ వంటి సంస్థ లు వుద్యోగ విరమణ చేసిన వారిని సంఘసేవకులు గా తీసుకుని వారి నైపుణ్యాన్ని భారతీయ గ్రామాభి వృద్ధికి వినియో-గించుకుంటున్నాయి. మన దేశానికి ఎమీ చేయ్యలేకపో-యామని బాధపడే వారికీ ఇది ఒక పరిష్కారం. యౌవ్వన పుష్పాన్ని మాతృ భూమి సేవకి అర్పించటం ప్రశస్థమే అయినా – మాతృ ఋణం తీర్చుకోవడానికి సమయం ఎప్పుడయినా సరయినదే . మనకంత సమయం ఎక్కడ వుందండీ అనేవాళ్ళకి సమాధానం భావరాజు భారతి గారి వ్యాసం “అమెరికా సంబరాలు“ (పుట 32 ) లో దొరుకుతుంది. తెలుగు జ్యోతి కి మీ రచనల్ని (కథలు, మీ అనుభవాలు, కార్టూన్లు వగయిరా) పంపించండి. వాటిని అవసరమయిన మార్పు చేర్పులతో ప్రచురించడాని కి అర్హమయినవాటిని తప్పక ప్రచురిస్తాం. అల్లాగే మీకు **తెలుగు జ్యోతి పీడీఎఫ్ రూపం లో విద్యుల్లేఖ ద్వారా, లేక అంతర్జాలం గొలుసు ద్వారా పొంద గోరుతున్నారో** దయచేసి తెలియ జేయండి. వాటితో పాటు తెలుగు జ్యోతి మీద మీ అభిప్రాయలు కూడా ...

**భవదీయుడు దివాకర్ పేరి**

## విషయసూచిక


| | |
|---|---|
| మామాట | 3 |
| From TFAS – President Anand Paluri | 5 |
| సంక్రాంతి సంబరాలు - కార్యదర్శి నివేదిక | 6 |
| మెరపులు - వేమూరి వేంకట రామనాథం | 8 |
| నేటి లోకం - దివాకర్ పేరి | 11 |
| ధర్మ గీత - ఒక పరిచయం - డా. అపర్ణ యేలూరిపాటి | 13 |
| Samkranti winners/volunteers | 20 |
| జీవన పరిమళం జె. శ్యామల | 22 |
| సంక్రాంతి పండుగ విశిష్టత - నేదునూరి రమాదేవి | 25 |
| వెలుగు (కథ) - నిడదవోలు మాలతి | 27 |
| పేదరికం - కామేశ్వరి భమిడిపాటి | 31 |
| అమెరికా సంబరాలు - భారతి భావరాజు | 32 |
| గాయపడుతున్న నా జన్మస్థలం - వేమూరి క్రిష్ణమోహన్ | 33 |
| సామెతలు-సమాధానాలు - పద్మజ వక్కలగడ్డ | 36 |
| జానప్రస్థం - డా. యేలూరిపాటి ఆంజనేయయశర్మ | 37 |
| సంబరాల సంక్రాంతి - ఝాన్సీ యలమంచి | 38 |



The articles published and the views expressed are those of the authors and not necessarily reflect the opinions of the editors or TFAS.



Stephen R. Shapiro, MD



Lawrence S. Kluger, MD



Jeffrey S. Unger, MD



Surya P. Irakam MD
FACP, FACG



Robert S. Wiesen, MD

# Gastromed Healthcare, P.A.

Excellence in Gastroenterology

## PREVENTION & TREATMENT OF DIGESTIVE DISEASES:

- Abdominal Pain Evaluation
- Acid Reflux & Ulcer Treatment
- Liver Disease Treatment & Evaluating
- Colon Cancer Screening
- Gastrointestinal Bleeding Management
- Hemorrhoid & Fissure Treatment
- Irritable Bowel Syndrome
- Ulcerative Colitis & Crohn's Disease
- Gallstones & Gall Bladder Disease
- Pancreatic Diseases

www.gastromedhealthcare.com
Gastromed@aol.com

286 East Main Street, Somerville, NJ
(908) 231-1999

515 Church Street, Bound Brook, NJ
(732) 356-0420

203 Towne Center Dr., Hillsborough, NJ
(908) 359-1639

1140 Stelton Rd., Suite 101, Piscataway, NJ
(732) 339-8810



తెలుగు కళాసమితి సభ్యులకు మరియు మిత్రులకు నా నమస్కారములు. Happy New Year and Happy Sankranthi from all the Trustees of TFAS and their families to you and your families. After the worst winter in a longtime last year, this year winter has been great, unless you are a snow lover and/or a skier. We will be paying less for heating and the government will have some funds left over from not cleaning the snow. Hopefully it will all be reinvested to improve our roads and improve the economy. Hopefully, I did not speak too soon.

As many of you are aware, TFAS conducted 2012 Sankranthi Celebrations on January 22nd at the Bridgewater Temple as a children's program. As a true testament to how TFAS has been thriving lately, we had over 600 people attend the event and over 280 children and adults participated in a variety of programs. The full day program was enjoyed by all. I want to thank everyone who helped us in successfully conducting this program. It was a great pleasure and fulfillment of all the hard work when kids come up to the registration desk and ask for a participation trophies and certificates and the look they have when they get a medal or a T-Shirt. I got some feedback after the event that the participation winners would have preferred something other than the good old cash and each item winner must be invited separately, even if they win in multiple categories. We will make note of this and pass on this feedback for the next term trustees.

Speaking of the next term trustees, we have been extremely busy with coordinating the election process for the next term. We received a record number of nominations, which is again a reflection of the popularity of the organization and the visibility of its leadership. Everyone can be accommodated with an opportunity to serve the organization, even if they are not elected to be the trustees. I want to thank the Election Committee and the Advisory Committee for assisting us and guiding us through this process. I am confident that people with true passion and dedication to serve the community and the organization will prevail and will continue the progress that has been realized in the recent years. An age old Mahakavi Sri Sri's kavitha with an advice to achieve a better community comes to mind:

పదవీ వ్యామోహాలు కులమత బేధాలు

భాషా ద్వేషాలు చెలరేగే నేడు

ప్రతి మనిషీ మరియొకని దోచుకునేవాడే

తన సౌఖ్యం తన భాగ్యం చూసుకునేవాడే

స్వార్థమే అనర్థ కారణం

అది చంపుకొనుటే క్షేమదాయకం (శ్రీ.శ్రీ.)

We are also in the midst of planning two events for March and April. The annual Thrimurty Day will be celebrated on March 18th in partnership with and at the Bridgewater Temple. Enrollment details for this event will be forthcoming. We have reserved a venue for the Annual TFAS Ugadi function on April 7th. Given our past experience, we will focus on encouraging local talent with some assistance from some reputed artist(s) from India.

I am looking forward to seeing you at our next program. Please visit www.tfas.net and continue to look for our upcoming programs. I look forward to your continued support in making TFAS the Organization of choice for Telugu people. Until next time……

Your TFAS President **Anand Paluri**

## TFAS Sankranthi Samabaralu

TFAS Sankranthi Samabaralu was conducted in a very festive atmosphere on January 22, 2012 at the Bridgewater Hindu Temple Community Center. This all day program was run very successfully by the TFAS Youth Committee under able guidance of our Youth Chair Bindu Madiraju and our Annual Events Chair Usha Akella. There were record 280 participants ranging in age groups from 6 to 65 years that participated in the event.

Usha Akella did a splendid job of putting together an excellent On-Stage Program. The children entertained every one with songs, dances, instrumental musical performances. In a true and exclusive TFAS tradition, competitions were held all day overseen by our President Anand Paluri. The TFAS trustees ran each of these competitions: Rangoli competition, Poster/Collage, Bommala Koluvu, Cooking competitions organized by Manju Bhargava, Vasant Naidu Tanna, and Jainaryana Kureti; Telugu Text Reading and Telugu Poem Recitation organized by Anantha Sudhaker Uppala; Fancy Dress organized by Usha Akella and Bindu Madiraju. The cooking competition again this year was appreciated by all; this year's specialties were Vadalu/Garelu, Burelu, and Bobbatalu. As a special note we thank all the spouses of the trustees who helped us conduct this event in a very organized manner.

All the attendees were served a sumptuous Vindu Bhojanam prepared mostly by our trustees and their spouses and food donations from our local area restaurants Coriander Indian Cuisine, Edison and Cake Walk, Dayton. The food co-ordination was managed by our President Anand Paluri and Membership Chair Vasant Naidu. Our Community Chair Jainarayana Kureti was assisting wherever help was needed. Our Treasurer Suresh Makam managed the online and onsite registration without any hitch. He was ably supported by Anand Paluri during on-site and by Anantha Sudhaker and Vasant Naidu on-line. Prize distributions for the competitions were held at the conclusion of all the cultural programs. All the participants were given medals or T-Shirts with a Slogan 'I love TFAS' which they proudly displayed through out the day. It was quite festive as our President Anand Paluri sat

at the registration desk and handed out these medals and T-shirts to all the participants throughout the day.

All the youth volunteers were awarded community hours for their service. There were 13 youth volunteers. Their names are listed in this issue and on our website. All the names of the prize winners are also included in this issue.

Thanks to Sri Damodar Gedala, for bringing a famous folk singer Smt. Aruna Subba Rao to the function. Smt. Aruna enthralled the audience with her folk and parody songs.

The evening concluded with vote of thanks by Secretary Manju Bhargava. She thanked and expressed gratitude to local restaurants for food donations, our volunteers, and judges for their time.


Overall this was a very successful program and the Weather Gods were very kind for this event. Please visit www.tfas.net and enjoy beautiful photo albums provided by our volunteers covering Sankranti Sambaralu of 2012. We look forward to your participation in upcoming years.

**Manju Bhargava**

| TFAS 2012 Sankranthi Accounts Jan. 22, 2012 | |
|---|---|
| **Collections:** | |
| Donations, Participants Fee | **$3,783.00** |
| **Expenses:** | |
| Rent, HTCS Temple Auditorium | $1,100.00 |
| Audio | $101.00 |
| Medals & T-shirts for participants | $775.04 |
| Gifts to winners | $451.37 |
| Food supplies | $499.24 |
| Total expenses | **$2,926.65** |
| Net Surplus | **$856.35** |

| TFAS 2011 Deepavali Accounts Updated | | |
|---|---|---|
| | **10/29/2011** | **Updated** |
| **Donations:** | | |
| Competitions | $2,117.00 | $2,117.00 |
| Deepavali event | $15,491.00 | $20,786.22 |
| **Total Donations** | **$17,608.00** | **$22,903.22** |
| **Expenses:** | | |
| School Rent | $6,042.00 | $6,212.50 |
| Food | $3,500.00 | $3,500.00 |
| Artists - airfare, hotel | $7,120.57 | $7,120.57 |
| Artists – payments | $4,766.00 | $4,766.00 |
| Sound | $650.00 | $650.00 |
| Trophies | $826.00 | $826.00 |
| Misc. (decorations, supplies..) | $1,664.88 | $1,276.13 |
| **Total Expenses** | **$24,569.45** | **$24,351.20** |
| Net Deficit | **-$6,961.45** | **-$1,447.98** |
| Despite the unseasonal snow storm on October 29, 2011, thanks to the great effort and support of the TFAS members we have reduced the deficit for this event by $5,500. **– Suresh Makam, Treasurer** | | |





# ANAND & RAO TEAM

**Ready to serve your real estate needs !!!**

## Middlesex, Mercer, Somerset, Burlington, Monmouth & Ocean Counties

***NEW CONSTRUCTION!! SINGLE FAMILY HOMES FROM MID 300'S!!***

***ALSO 55+ NEW TOWN HOMES FROM HIGH 200'S***

**Selling:** **Call us for free market analysis of your home and our listing incentive!!! Take advantage of the spring home selling market and We'll get your Home SOLD!!!** ***FOR TOP DOLLAR $***

**Buying:** **We will do everything in our power to find you your dream home. If you want to sell your existing home and buy another home, we will guide you all the way. We are Top Rental Agents as well.**

**Govind Anand**
**Nacharaju "Rao"**
**Sales Associates**
**ERA Properties Unlimited**
301 North Harrison Street, Suite 31
Princeton, NJ 08540
Tel # 609-921-2200 (Off)
609-915-9441 (Direct George)
govindanand@hotmail.com
732-208-4389 (Direct Rao)
raobombay@gmail.com




***Don't Delay Call Govind or Rao Today***

*" Our goal is to establish life long relationship with clients and their families"*

**EXPERIENCE, KNOWLEDGE & RESULTS OF 30 YEARS**
100'S OF HOMES LISTED AND SOLD IN MIDDLESEX, MERCER, SOMERSET, MONMOUTH, OCEAN & BURLINGTON COUNTIES

# మెఱపులు: భారతదేశ – ఆర్థికాభి వృద్ధి

- వేమూరి వేంకట రామనాథం

ఈ వ్యాసం భారతదేశం యొక్క ఆర్థికాభివృద్ధి గూర్చి, ఆ సందర్భంలో తటస్థ మవుతున్న సమస్యలు కొన్నింటిని గూర్చి కొంత వఱకు విశదీకరించ ప్రయత్నిస్తుంది.ఈ విషయం విశాల మయినది, దాని సందర్భంలో మనకెదురయ్యే ప్రశ్నలు అనేకము అవటం చేత, ఇక్కడ కొన్ని ముఖ్య విషయాలను మాత్రం సూచించి, వాటి పట్ల మన ఆలోచనా పథకంలో వలసిన ప్రధాన కోణాలను కొంతగా వివరించటం మాత్రమే యీ వ్యాసం యొక్క ప్రధాన ఆశయం.

తొలుదొల్త కొన్ని ముఖ్యాంశాలు-ఆర్థిక ఉద్ధారణకు సంబధించినవి పేర్కొనవలసిన అవసరం ఉంది.

భారతదేశం దేశీయ-ఆదాయం రీత్యా ప్రపంచంలో పదకొండవ ఆర్థిక క్షేత్రంగా మనం గుర్తించాలి. ఆ స్థానానికి దెబ్బతగులకుండా, అంత బ్రహ్మాండమైన ఆర్థిక స్థాయికి దోహదం చేసే ప్రభుత్వ విధానాలకు ఆవశ్యకత, తగు జాగ్రత్త ఉండవలసియుంది. భారతదేశం యొక్క ఆర్థికాభివృద్ధి 2010-11 లో 9శాతం ఉండగలదని ఆర్థిక సంఖ్యాపండితులు అభిప్రాయ పడుతున్నారు. 2010 మధ్యలో ఈ శాతం 8.9 ఉన్నాదని సాంఖ్యశాస్త్రజ్ఞులు సూచిస్తున్నారు.ప్రపంచంలో, పారిశ్రామిక – ఉత్పత్తి రీత్యా, భారతదేశానికి పదవ స్థానం ఉన్నదని ప్రస్తుత ఆర్థిక సంఖ్యలు తెలియజేస్తున్నాయి.

విదేశాల నుండి లభ్యమయ్యే ఆదాయాలు భారతదేశానికి విశేషంగా లభిస్తున్నాయి. ప్రపంచ దేశాలన్నిటితో పోల్చిచూస్తే ఇవి అగ్రస్థానంలో ఉన్నట్లు విదితమవుతుంది. 2010 లో వాటి మొత్తం 55 బిలియను డాలర్లు. అంతకొక యేడు ముందు ఆ సంఖ్య 49.6 బిలియన్లు.

అంతేకాదు విదేశద్రవ్య నిధుల సందర్భంలో భారతదేశం, ప్రపంచ దేశాలన్నింటిలో, ఉన్నతస్థానంలోని పది దేశాలలో ఒకటి గా ఉన్నదని అంకెల వివరాల వల్ల తెలుస్తున్నది. 2010 లో అవి 300 బిలియను డాలర్లు. యు యన్ సి టి యే డి లెక్కల ప్రకారం, విదేశపు పెట్టుబడుల లభ్యతలో అతి ప్రధానస్థానంలో ఉన్న మూడు దేశాలలో భారత దేశం ఒకటి. చైనా, బ్రెజీల్ మిగతా రెండు.

ఈ విధమైన అంకెల గుబురుతో ఈవ్యాసం సాగించటం నా ఉద్దేశ్యం కాదు. పైన చేర్చబడినవి నా వ్యాసానికి ఒక విధంగా సాయం చేసే ఉపోద్ఘాతం లాంటివి. అంతర్జాతీయ దృష్ట్యా భారతదేశానికి ఆర్థికంగా గల ఉన్నత స్థానాన్ని సూచించటమే నా ఉద్దేశ్యం.

వెంటనే చెప్పవలసియుంది, ఈ సమగ్ర – అంతర్జాతీయకోణం నుండి అతి వాంఛనీయము, ప్రశస్తిమంతము అయిన స్థానంలో ఉన్న భారత దేశానికి ఎన్నో స్వదేశంలో ఆర్థిక వ్యవస్థా సమస్యలు ఉన్నాయని. పైన పేర్కొన్న గర్వకారణాల వాళ్ళ ఈ విషయం మన ఆలోచనారంగం నుండి తొలగిపోరాదు. మరొక విధంగా చెప్పవలె నంటే, అంతర్జాతీయ దృష్ట్యా, అతి సమగ్రపథంలో భారతదేశపు ఆర్థిక స్థానం ప్రశంసనీయమే కాని, దేశంలోని ఆర్థిక – సాంఘిక వ్యవస్థా దృష్ట్యా , భారతదేశానికి సంభవిస్తున్న లోతు సమస్యలను గూర్చి మనం మఱచిపోరాదు. మనం ఏకారణాల వల్ల నైనా – మఱచిపోయినా, అవి మనను మఱచి పోవు. అనగా వాటి దుష్ఫలితాలు మనకు సాముదాయకంగా అవాంఛనీయంగా ఉంటాయి.

సమగ్ర – అభివృద్ధి దృష్ట్యా తృప్తికరమైన స్థానంలో భారతదేశం ఉన్నా, దాని సంపూర్ణస్థితిని గమనిస్తే మనకు కొన్ని విపరీత పరిస్థితులు గోచరిస్తాయి. ఇవి చాలమంది భారతీయులకు ప్రభుత్వం చేతిలో గల ఉద్దండ మేధావులకు – తెలియనివని కాదు, కాని వాటిని గురించి తగినంతగా పట్టించు కొనటంలో కొంత అలసత ఉన్నదనిపిస్తుంది. బహుశః అవి తెలిసికొని అశాంతి చెందటం కన్నా వాటిని చాప క్రింద త్రోసియుంచటం మంచిదేమో యని ఉన్నత పదవులలో నున్న మేధావులు, మంత్రివర్యులు కూడ కొంతగా అవ్యక్తమైన మనస్స్థితిలో ఉన్నారేమో యనిపిస్తుంది, చాప తడిసి తడిసి కుళ్ళిపోతుందన్న దృష్టికొంతగా నొరసించి. ఆర్థికసమగ్ర తృప్తిని ధిక్కరించే సమస్యలలో తొలుదొల్తగా మన ఆదాయాలను

గురించి, బీదతనం గురించి ముచ్చటించుకుందాం. సమగ్రంగా అభివృద్ధి గర్వకారణంగా ఉన్న దేశంలో వివిధ ప్రజాసమూహాల ఆర్థిక పరిస్థితిని గూర్చి కొంతగా తెలిసికొందాం. దేశ ప్రజలో 37.2% బీదతనంలో ఉన్నారు. గ్రామప్రాంతాలలో ఈ దుస్థితి యింకా మిక్కుటంగా ఉంది. అక్కడ 40% బీదవారు, పట్టణ ప్రాంతాలలో ఈ సంఖ్య 25.7%. గ్రామజీవనం ఆరోగ్యదాయక మని సంబరపడే వారికి ఇలాంటి సాంఖ్యావివరాలు అచ్చెరువు, కొంత అశాంతి కలిగిస్తాయి. ఈ అంకెలను మరింత నిశితంగా పరిశీలిస్తే – నిజానికి ఆర్థిక చర్చలలో అలా చేయవలసి యుంటుంది – మనకు ఆశ్చర్యం కాదు, విచారం కలుగ జేసే సాంఖ్య వివరాలు బైట పడతాయి. "బీదతనం" దేశమంతట ఒకే స్థాయిలో, ఒకే నైశిత్యంతో లేదు. ఒరిస్సాలోని జనాభాలో 57.2% బీదతనంలో ఉన్నారని బీహార్ లో అలాంటి సంఖ్య 54.4% అని తెలుస్తున్నది. వరల్డు బ్యాంకు అంకెల ప్రకారం, 41.6% భారతీయులు రోజుకు 1.25 డాలర్లకు లోపు ఆదాయం మీద బ్రదుకుతున్నారని వ్యక్తమవుతుంది. ఈ కొలతబద్ద ఎందుకు అంటే, అది ప్రపంచపు బీదతనం సూచనగా పరిగణింపబడుతున్నది కనుక.

మరొక విధంగా గమనించ వలెనంటే, అసలే సగటు ఆదాయం తక్కువగా ఉన్న దేశంలో, దానికన్నఎంతో ఎంతో తక్కువగా అది ఉన్న ప్రదేశాలు కొన్ని-చాలా -ఉన్నాయి. నికొలస్ ఎబర్ స్టాడ్ అన్న ఆర్థిక పరిశోధకుని దృష్టిలో రెండు భారతదేశాలు ఉన్నాయి: దరిదాపు ఉత్తరంలో కొలది – రాబడి మూకలు, దక్షిణంలో – పశ్చిమ యూరప్ లో వలె సౌభాగ్యవంతమైన ప్రజ, ఉన్నట్లు ఆయన విశదీకరించాడు.

ఈ సందర్భంలో దేశీయ-ఆదాయ విషయమైన కొన్ని విశేషాలు మనం తెలిసికొనటం అవసరం అనుకుంటాను. లెక్కలలో కొంత వ్యత్యాసం ఉన్నది కాని, 2009 చివర మనకు లభ్యమైన ఒక ప్రభుత్వ – కమిటీ యొక్క విశ్లేషణను బట్టి భారతీయులలో – మొత్తం మీద - 37 శాతం బీద స్థితిలో ఉన్నారు. (ఇలాంటి అంకెల లో ప్లానింగు కమిషన్ వారి లెక్కలు కొంత భిన్నంగా ఉన్నాయని మనం గమనించాలి వారి ప్రకారం ఇలా బీద స్థితిలో ఉన్నవారి సంఖ్య 27.5 శాతం మాత్రమే. అయినా అది తక్కువ సంఖ్య కాదు; మనం విచారం పొందవలసినంత దౌర్భాగ్యమే ఈ అంకె కూడ తెలియపఱుస్తుంది.) పైన పేర్కొన్న కమిటీ అధ్యక్షుడు శ్రీ సురేష్ టెండుల్కర్ చెప్పినట్లు, గ్రామ ప్రాంతాలలో 40శాతము, పట్టణ ప్రాంతాలలో 25.7 శాతము, భారతీయులు "బీద" వర్గాలకు చెందినవారుగా ఉన్నారు. ఒరిస్సాలో ఈ సంఖ్య 57.2 శాతం, బీహారులో 54.4 శాతం. అంతర్జాతీయ – నిర్ధన –రేఖ రోజుకు 1.25 డాలర్లు; పైన పేర్కొన్న రాష్ట్రాలలో ప్రజ ఆమేరకు క్రిందనే బ్రదుకు సాగిస్తున్నారు.

ఒక చిత్రమైన సాంఖ్య పరిస్థితి గమనించండి. సాధారణంగా మహారాష్ట్ర ధనవంతమైన రాష్ట్రమని పలువురి అభిప్రాయం. ఇది కొంత వఱకే నిజం. ఏలనంటే, ఈ రాష్ట్రం లోని వివిధ ప్రాంతాలలోని ప్రజాభాగ్యం చాల వివిధంగా ఉందని మనం గమనించాలి. ఉదాహరణకు, ముంబాయిలో ఒక వ్యక్తి యొక్క సగటు ఆదాయం సాలీనా రు. 73,930 అయితే, విదర్భలో అది రు. 29,000 మాత్రమే. ఇలాంటి స్థానిక ధనప్రాప్తి – అంకెలను గమనిస్తే, భారతదేశంలో బీదరికంలో మహారాష్ట్ర మూడవ రాష్ట్రంగా పరిణమిస్తుంది. ఉత్తర ప్రదేశ్, బీహార్ తరువాత; సుమారు 31.7 మిలియన్లు ఆ రాష్ట్రంలో బీదరికము రేఖకు క్రిందుగా ఉన్నారు. ఆ రాష్ట్ర – ఆర్థిక నివేదిక ప్రకారం ప్రతి ఎనిమిది మందిలో ముగ్గురు దారిద్ర్య రేఖకు క్రిందుగా ఉన్నారు.

ఇలాంటి పరిస్థితులను గమనించిన సాంఖ్య వేత్తల అభిప్రాయం ఏమంటే, భారతదేశంలోని పనిచేసే యీడు జనాభాలో సుమారు మూడవ వంతు ఎన్నడు పాఠశాలకు వెళ్లి యుండలేదు. వారి అంచనాల ప్రకారం ఇక ఇరువది సంవత్సరాల తరువాత నైనా పనిచేసే వయసుగల జనాభాలో అయిదవ వంతు ఒక్క యేడాదియైనా పాఠశాల కు వెళ్ళని శ్రేణికి చెందుతారు. వారి లెక్కల తీరున, కాలేజీ పట్టభద్రులు ఎందఱు ఉంటారో – 2030 లో – అసలు బడికి వెళ్ళని వారి మొత్తం అంతకు సమానంగా ఉంటుంది. ఇది మనకు బాధాకరమైన సూచనయే కాక, ఇదే యధాతథంగా నిజమయితే దేశానికి సంభవించగల సాంఘిక సమస్య లెంత దారుణములో మనం ఊహించవచ్చును. ఒక మాటలో చెప్పవలె నంటే, యిప్పటికే సమస్యాపూరితంగా ఉన్న ఆర్థికవ్యత్యాసాలు – జనాభాలో – అలాగే ఉంటాయి, కాదు, అవి

**Roopa Nampally**

**Weichert Sales Associate**



Your Local Neighborhood Specialist
Weichert Realtors
431 Route 18 East Brunswick, NJ 08816
732-547-7800 (Office)
732-397-9185 (Cell)
Website: www.roopanampally.net
E-Mail: nroopa@comcast.net
Fluent in Telugu and Hindi

# *Internal Medicine Group*

**Board Certified**

Dr. Arvind Doshi M.D.
Dr. Priti Mehta M.D.
Dr. Sujatha Muppala M.D.

Health is the only everlasting wealth. An ounce of Prevention is worth a pound of cure

- High Blood Pressure, Diabetes and High cholesterol are "Silent Killers" and tight control will prevent heart attacks and stroke
- Hospital affiliations with St. Peter Hospital, JFK Medical Center and Princeton Hospital
- Learn the Secrets of Nutrition to achieve desired Weight Loss
- Learn about all the Cardiovascular risk factors responsible for clogging the arteries

**Office Hours:**

Monday – Friday : 9.00 AM to 5.00 PM
Saturday : 9.00 AM to 2.00 PM

5 Stanworth Road
Kendall Park, NJ 08824
Phone: (732) 297-2343

906 Oak Tree Road, Suite K
South Plainfield, NJ 07080
Phone: (908) 822-2277

యింకా దారుణ స్థాయికి ఎదుగ వచ్చును.

ఈ వ్యాస పరిమితి విషయం మనసులో పెట్టుకొని, పైన వర్ణింప బడిన సమస్య వలని దుష్ఫలితాలను అతి సూక్ష్మంగా సూచించ వచ్చును. దేశంలో ధనికులకు ఇతరులకు గల అంతరం అలాగే ఉండటమో , అది ఇంకా పెరగటమో తటస్థించుతుంది. దాని వలన సంభవించగల ఆర్థిక – అంతకు సమానంగా రాజకీయ – పర్యవసానాలు ఎంత అనూహ్య క్షోభాకరంగా ఉంటాయో! వెనుక పడ్డ ప్రాంతాలలోని ప్రజను పెద్ద సంఖ్యలో ఇతర రాష్ట్రాలకు, ప్రదేశాలకు తీసికొనిపోవచ్చును – కేవలం వాదం కోసం. ఇది యెంత వఱకు అవలంబనీయమైన విధానమో, మనం ఊహించుకొన వచ్చును. "వీడెకడు వచ్చి పడ్డాడురా" అని స్థానికులు పెదవి విఱుస్తారు. అది సహజమే, వాస్తవిక ప్రపంచ పరిస్థితులలో.

ఇలా కాక, ప్రభుత్వం క్రొత్త పరిశ్రమలను, ఉద్యోగం కల్పించగల ఆర్థిక కార్యక్రమాలను వెనుకబడి యున్న ప్రాంతాలలో అత్యధికంగా ఏర్పఱచవచ్చును. ఈ ఉపాయం సూత్రప్రాయంగా యోగ్యంగా ఉండవచ్చును గాని, ఆచరణ దృష్ట్యా ఎంతవఱకు సాధ్యమవుతుందో మనం ఆలోచించాలి. ఆ ప్రాంతాలలోని క్రొత్త పెట్టుబడులకు రాబడి కొద్దిగా ఉండటం వలన, దేశానికి గల పెట్టుబడి ద్రవ్యాలను ఎంతవఱకు ఈ విధంగా ఉపయోగించ వచ్చును. అన్న ప్రశ్న ఎన్నో విధాల ప్రాముఖ్యం వహిస్తుంది. ఎప్పటికప్పుడు, "ఈ పెట్టుబడి" కాదు, ముందు రానున్న పెట్టుబడులను ఆ వెనుకబడ్డ ప్రాంతాలకు మళ్ళించుదాము, అని వాదం బయలుదేరుతుంది.

విశ్లేషణ పొడిగించవచ్చును. కాని మరొక్క "షరా" నినదించి ఈ వ్యాసం ముగిస్తాను.

దేశానికి కావలసిన ఆర్థిక వికాసం, ఇతర దేశాలతో – ముఖ్యంగా మనతో ఎన్నో పారిశ్రామికరంగాలలో స్పర్ధ బలిష్ఠంగా కూర్చగల వాటితో పాటు మన ఆర్థిక శ్రేయస్సు, "పోటీ" శక్తి దెబ్బతినకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది . ఈ కారణంగా సైనా వెనుక బడ్డ ప్రదేశాల శీఘ్ర – అభివృద్ధికి వలసిన పథకాలు కుంటుపడటం సహజం. అలాంటి ప్రయత్నాలు యోగ్యమైనవే కాని ఎంత వఱకు సాధ్యమవుతాయి, అన్నది భీకరప్రశ్న. అవి సాధించటానికి కావలసిన పెట్టుబడి ధనములు ప్రభుత్వం దగ్గఱ ఉన్నవా అన్న ప్రశ్నను మనం మఱువ కూడదు.

---

## నేటి లోకం

**దివాకర్ పేరి , Dayton, NJ**

తల్లి కడుపులో ఆకాశం
పసిపిల్ల కి స్తన్యం శూన్యం
ఆకలి కాళ్ళ మీద ఐసిబిఎం లు
ప్రపంచ నేతల కంచాల్లో తేళ్ళు
పరమేష్టి మూడో కన్ను తెరిస్తే
వస్తుందో రాదో ప్రళయం
వున్న అణ్వస్త్రాలు పేలితే మాత్రం
భూ మండలం సర్వం
బూడిద పర్వం
వాగ్దానాల అంపశయ్య మీద
భీష్ముడు – సామాన్యుడు
ఎన్నికల రణరంగం లో

రాజకీయ వాది – అర్జునుడు
కత్తిని కౌగలించిన మతతత్వం
ముసురేసిపోయింది మానవత్వం
మా వూళ్ళో గాంధీ బొమ్మ మీద
మెడలు సాచి చూస్తున్న
రాబందులు
అవినీతి నెత్తిన రాజ మకుటం
అధర్మం చేత న్యాయ దండం
ఇంకేక్కడివి సామీ
నీకు కూడూ నీళ్ళూ
చూడు చూడు
మనకున్న ఆయుధాల బేళ్ళు

పంచశీలకు వూడింది శీల
పొంచివున్నది
చైనా యుద్ధం నీడ

కలల్ని దున్ని
ఆశల్ని పండించిన రైతన్నా!
కన్నీళ్లు తాగి ఆకల్ని తిను
ఏనాడో చెప్పాడు వేమన
వున్నవాడికే కూడూ గుడ్డా
లేని వాడి నోట్లో మట్టిబెడ్డ



Raja Kanukollu
Broker Associate

John Anthony Agency
1815 Oak Tree Road
Edison, NJ 08820

Office: (732) 906-2300, x13
Cell: (732) 762-1076
rajaedison@hotmail.com

**Need a full-time, TOP PRODUCING, award winning Real Estate Broker?**

**Put experience to your advantage..... Call Raja!**

*Fluent in Hindi, Telugu and Tamil!!*

Call Raja for a ***FREE*** Market Analysis....just 20 minutes of your time!

***Meet Rajagopal Kanukollu..........***

- Century 21 Centurion Honor Society
- NJAR Silver Award 2005
- 15 Years Real Estate experience
- Broker Associate
- Centurion Award Winner (1999 - 2005)
- Trained in mortgage qualification
- Insurance licensed
- Serving Middlesex & Somerset Counties
- Edison resident for 20 years

ESTHETIC
DENTAL CARE
COMPLETE ORAL HEALTH SOLUTIONS

**Rajeev K. Upadya, DMD**
**Columbia Commons, Suite 107**
**256 Columbia Turnpike**
**Florham Park, NJ 07932**
**(973) 822-1200**

***Designing the smile of your life… TO LAST A LIFETIME***

# ధర్మ గీత - ఒక పరిచయం

డా. అపర్ణ యేలూరిపాటి, బ్రిడ్జివాటర్, న్యూజెర్సీ

అల్లసాని పెద్దన గారు ఒక కృతిని రచించాలంటే, అసలు ఒక పద్యాన్ని రాయాలంటే కూడా కొన్ని కొన్ని పరిస్థితులు తపఃపకుండా ఉండాలంటూ ...

"నిరుపహతి స్థలంబు రమణీప్రియదూతిక తెచ్చి యిచ్చు క
ప్పుర విడె మాత్మ కింపైన భోజన మూయల మంచ మొప్పు త
ప్పరయు రసజ్ఞు లూహ తెలియంగల లేఖక పాఠకోత్తముల్
దొరకినగాని యూరక కృతుల్ రచియింపు మటన్న శక్యమే?"

అన్నారు. నా మట్టుకు నేను అసలు ఏదన్నా రాయాలంటే ఆ సబ్జెక్టు మీద పట్టు, దానితో పాటు సమగ్రంగా రాయగలననే ధైర్యం కూడా ఉండాలంటాను.


ఎందుకంటే, నేను పరిచయం చెయ్యాలనుకుంటున్న పుస్తకం "ధర్మగీత". బోధకుడు సాక్షాత్తూ బుద్ధభగవానుడే. అనువాదకుడు, వ్యాఖ్యాత డా. జీ.వీ.ఆర్.కే. శర్మగారు. పోనీ అని ముందుమాటలు వ్రాసిన పెద్దలు తక్కువ వారా అంటే -- మహావిద్వాంసులు, బహుగ్రంథకర్తలు ప్రొ. వేమూరి వేంకట రామనాథంగారు, డా. తిరుమల కృష్ణదేశికాచార్యులు గారు, ప్రొ. వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి గారు, శ్రీ కొండేపూడి సుబ్బారావుగారు, బౌద్ధవాఙ్మయం పై విశేషపరిశోధన చేసిన డా. దామెర వెంకట సుర్యారావుగారూను. వారు ఒక్కొక్కరూ తమ సమీక్షలో మొత్తం గ్రంథసారాన్ని పూర్తిగా విశదీకరించి, విపులీకరించి చెప్పారు. వారు వ్రాసినవి చదివాక నేను ఇంకేదన్నా రాయాలంటే, అది సాహసమే. అందుకే అన్నాను. బౌద్ధం గురించి, బుద్ధుని బోధనల గురించి, ఈ ధర్మగీతను గురించి ఏదన్నా రాయాలంటే, విషయ పరిజ్ఞానం మాత్రమే కాదు, ధైర్యం కూడా ఉండాలి అని. ఇంక విషయానికి వస్తే, పుట్టుక రాచపుట్టుకే అయినా, సామాన్య మానవుల కష్టాలకు కరిగి, తరణోపాయాన్ని సాధించడానికై రాచరికాన్నికూడా త్యజించి, అరణ్యమార్గాన్ని పట్టి, తపోదీక్షతో జ్ఞానోదయాన్ని పొంది, ఆ జ్ఞానాన్ని ప్రజలకు అందించిన బుద్ధుని బోధనలతో కూడిన గ్రంథం "దమ్మపదం". బౌద్ధులకు నిత్యపారాయణ గ్రంథం.. తాను రాజైనా, స్వయంగా యోగియై, రాజయోగాన్ని ఉపదేశించిన కృష్ణపరమాత్ముని బోధ "భగవద్గీత". హిందువులకు శిరోధార్యం గీతాసారం. మనిషి 'మనీషి' కావడానికి పాటించవలసిన, సత్ప్రవర్తనా నియమావళిని సూచించిన గ్రంథ రాజములు ఇవి రెండూ. బుద్ధుణ్ని దశావతారాల్లో ఒక అవతారంగా నమ్మేవారందరికీ దమ్మపదంలోని గాథలలో 'గీత'లోని అనేక శ్లోకాల భావం గోచరిస్తూ ఉంటుంది. (పాలి భాషలో గాథ అంటే పద్యం.)

శ్రీ శర్మగారు తన 'విన్నపం'లో బౌద్ధధర్మానికి, బుద్ధునిగా మారిన పిదప గౌతముడు పొందిన అనుభవానికీ, బుద్ధుని బోధనలకూ సంబంధించి ప్రతిపాదించిన ఐదుప్రశ్నలకు ధర్మగీతలోని గాథల (పద్యాల) ద్వారా సమాధానాన్ని సూచించారు. మానవజన్మ అశాశ్వతమనీ, మనిషి అనుభవించే అనేక కష్టసుఖాలకు అతడే కారణమనీ, ఇంద్రియప్రలోభాలకు లొంగి అనుభవించే అన్నిబాధలకూ విముక్తి నిర్వాణమనీ, దాన్ని అష్టాంగమార్గం ద్వారా మాత్రమే సాధించగలమనీ, ఆ మార్గాన్ని సాధించడానికి చిత్తశుద్ధి, మనోనిశ్చలత అనేవి దోహదపడతాయనీ, హృద్యంగా వ్యాఖ్యానించారు.

"ఎట్టి పాపములను తలపెట్టకుండ,
అన్ని వేళల సత్కర్మ మాచరింపు
మిదియె అష్టాంగమార్గపు హృదయమిదియె,
నిర్మలము బుద్ధచోదిత ధర్మపథము".

తన శిష్యులను లోకులకు మేలు కలిగించడం కోసం (బహుజనహితాయ, లోకానుకంపాయ, బహుజన సుఖాయ) దేశసంచారం చెయ్యమని నియోగించిన శాక్యముని "ఏనుగు పాదముద్రలలో తక్కిన జంతువుల పాదముద్రలు అణిగి ఉన్నట్టుగా, అన్ని ధర్మాల సారం అష్టాంగమార్గంలో ఇమిడి ఉంద"ని అంటూ ----

"సత్యములలోన చతురార్య సత్యసూక్తి,
మార్గములలోన అష్టాంగవర్గ రక్తి
కర్మములలోన వైరాగ్య కర్మనిరతి,


Make
every
moment
precious.
SONA
JEWELERS
GIA
TACORI
16, Marconi Avenue, Iselin, New Jersey - 08830. Tel : 732 - 2832607, 2832501. Fax : 732 -2837383. E-mail : info@sonajewelers.com Website : www. sonajewelers.com

మానవులలోన విజ్ఞాన మతియు పరము"

అని చెపుతాడు. బుద్ధుని బోధనలు నాటి జనభాష అయిన 'పాలి'లో చెప్పబడితే వాటిని చక్కని తేట తెలుగుపదాలలో ఇమిడించారు శ్రీ శర్మగారు. శ్రీ శర్మగారే చెప్పినట్టు ధర్మగీతలోని గాథలలో ధార్మికవిషయాల గురించిన క్లిష్టమైన చర్చోపచర్చలు లేవు. చెప్పదలచిన విషయాన్ని గురించిన సమగ్రమైన, స్థిరమైన ప్రతిపాదన మాత్రమే ఉంటుంది. అందుకే కాబోలు బౌద్ధులు దమ్మపదగాథలను తమ జీవితంలోని ముఖ్యఘట్టాలలోను, వివిధ అవసరాలలోను, అంతిమదశ లోనూ కూడా పఠిస్తూ, నిత్యజీవితంలో ఎదురయ్యే అనేక క్లిష్టసమస్యలకు పరిష్కారాలు కూడా పొందుతారట. శాంతమే అన్ని గుణాలలోనూ ఉత్తమమైనది అనే అర్థంలో చెప్పిన

"గెలుపునన్ పగ, ఓటమిన్ కెరలు వగపు,
గెలుపు నోటమి రెండు వదలుటె శాంతి
వైరమున బోదు వైరమ్ము; వైరరహిత,
కర్మలనె శాంతి; యిది పురాధర్మపథము".

అనే పద్యం చదువుతుంటే, మహాభారతం లోని "పగ నడగించు టెంతయు శుభం బది లెస్స, యడంగునే పగన్ పగ?" అనే పద్యం గుర్తు రాక మానదు.

సుమారు నాలుగువందల పైబడిన ఉపదేశాలతో, ఇరవైఆరు వర్గాలలో నిబిడీకరించబడిన ఈ గాథలలోని పద్యాలను దీర్ఘసమాసాలతో కాక అన్వయ కాఠిన్యం లేని సరళమైన పదాలతో కూర్చి, అతి గంభీరమైన భావాలను కూడా అత్యంత సులభసాధ్యం చేసి అందించారు శర్మగారు. కొన్ని క్లిష్టమైన పదాలకు అర్థాలను, పద్యాలకు వ్యాఖ్యానాలను కూడా అందించి గ్రంథపఠనాన్ని సుగమం చేశారు. ఇజ్జిఘృక్ష (ఈ+జిఘృక్ష= ఈ తెలుసుకోవాలనే కోరిక), అనాగామ (పునర్జన్మ రహితమైన), పరిపంధి (శత్రువు), త్రైశరణ దీక్ష (మూడు శరణములను పలికే దీక్ష), సద్విపశ్యన శీలి (మంచి ధ్యానముతో నున్న నడవడిక గలవాడు) ఇటువంటి వివరణల ద్వారా చదివేవారికి చక్కని అవగాహన కలుగుతుంది. అన్ని బంధాలకూ కారణమైన ఈ శరీరమే చివరికి బంధనిర్మూలనానికి కూడా కారణం అవుతుందట.

"స్వల్ప పరిమాణమున్న ఈ జన్మమందె,
భావము, భావచక్ర నిస్తార పథము కలవు
ఆరడుగులున్న ఈ నీ శరీర మందె
బంధమును, బంధ నిర్మూలన పథము కలవు"

మనసు నిలకడ లేని కోతి వంటిదట. దాన్ని అదుపులో పెట్టడం సమ్యక్ స్మృతి (ధ్యానం) ద్వారా మాత్రమే సాధ్యమట. నిత్యజీవితంలోని వత్తిడిని తగ్గించుకోవడానికి యోగాభ్యాసం, ధ్యానమే పరమ శరణ్యమౌతున్న నేటితరాలకు ఆనాడే బుద్ధుడు మార్గదర్శనం చేశాడన్న మాట.

"కమ్మరిమ్ముగ వింటి శరమ్ము తీర్చు
దారువుల చెక్కు వడ్రంగి తగిన సరణి
రైతు జలముల త్రిప్పు తీరైన రీతి
చక్క జేయు మదిని సుధి 'సమ్మసతి'ని".

కమ్మరి, రైతు, వడ్రంగి వంటి నిత్యం తారసపడే ఉదా.లు ధ్యానం లాంటి గొప్పవిషయానికి చక్కగా అమిరాయి. . శ్రీ శర్మగారి శైలిలోని ప్రత్యేకత చక్కని ఉపమానాలు. ఎంత కఠినమైన విషయమైనా దృష్టాంతం చెప్పి సులువుగా అర్థమయ్యేలా చేసిన వీరు వృత్తికి వైద్యులయినా, ఈ పద్యాలద్వారా మనసులకుకూడా వైద్యులయ్యారు అనిపిస్తుంది. ముఖ్యంగా...

"గాలి కెదురుగ చిమ్మిన ధూళి యెటుల
ఎగిరి తన మోమున నే పగిది తగిలియుండు
దుష్టు డనఘునిపై చేయు దొసగు కూడ
తిరిగి తనపైకి తోడ్తోనె తరలి వచ్చు."

ఎంత చక్కని భావమో చూడండి. "కర్మణ్యేవాధికారస్తే, మా ఫలేషు కదాచన" అని బోధించి, అర్జునుణ్ణి, తద్వారా సమస్తలోకాన్నీ నడిపించిన కృష్ణగీతలోని సారాంశాన్ని చిన్న పద్యంలో చక్కని ఉపమానంతో చూపించారు.

"రాగతృష్ణాది భావనల్ రగులకుండ
కలుగు కర్మకు తగులదు కర్మఫలము

# SUBRAHMANYAM GANTI

## M.D., F.A.A.P

*Kind and gentle care for your child*

**Board Certified in Pediatrics**

Limited to infants, children and adolescents

***906 Oak Tree Road***
***Suite E***
***South Plainfield, NJ 07080***
**(908) 822-1181**

*OPEN – Monday to Saturday*
*Weekends & Evenings Available*

*By Appointment Only*
*Most Insurances Accepted*

*Affiliated to JFK, St. Peters & Robert Wood Johnson Hospitals*

వేళ్ళు పెకలింపబడు తాళవృక్షము వలె

ఫలము నశియించు; నిక పునర్భవము లేదు"

కూరల్లో, పులుసుపచ్చళ్ళలోఎన్నాళ్ళు నానినా, గరిటెలకు ఆ రుచి, వాసనా ఎంత మాత్రమూ అంటనట్లే, మూర్ఖుడు పండితుల మధ్య ఎన్నాళ్ళు ఉన్నా జ్ఞానాన్ని పొందలేడనీ, నోటిలో పెట్టుకున్నంతనే రుచులను గ్రహించే నాలుక వలె వివేకి జ్ఞానాన్ని వెంటనే గ్రహిస్తాడనీ చెప్పే ఈ పద్యం ఒక రసగుళిక.

"తెడ్డు సూపమ్ములో మున్గి తేలి యుండి

సూపరుచుల జాడల నెటు చూడలేదొ

పండితుల మధ్య నెల్లప్పుడుండి కూడ

ఎడ్డె రవ్వంతయు నెరుగలేడు;

రసపు రుచుల నాస్వాదించు రసన వోలె

వేగ జ్ఞాన మార్జించు వివేకధనుడు".

బయటి శత్రువుల కంటే ప్రమాదకరమైనవి అంతశ్శత్రువులు. సమ్యక్ ప్రయత్నంతోనే ఇంద్రియవాంఛలనూ, కామక్రోధాది అరిషడ్వర్గాలను జయించడం సాధ్యమని చెప్పే ఈ పద్యం ఈ గ్రంథానికి మణికిరీటం.

"అరుల నని గెల్వ నగుదువే యారు సార్లు

ఐన అన్యుల గెలువంగ నాత్రమేల?

తొలుత అంతరంగ రిపుల గెలువుమయ్య!

తనను తా గెల్చు యోధు డుదాత్త యోద్ధ".

ఈ శరీరం అశాశ్వమనీ, జీవనం బుద్బుదప్రాయమనీ, మెరిసి ఆరిపోయే మిణుగురుపురుగు కాంతిలా, వర్షం కురిసేటప్పుడు కనిపించే మెరుపుతీగలా, నీటితరగల మీద తేలే నురుగులా క్షణికమైన, నశ్వరమైన ఈ దేహం కోసం పాట్లు పడడం శుద్ధ అమాయకత్వమనీ తెలిపే ఈ పద్యం బుద్ధుని బోధనలకూ శర్మగారి అనువాదానికీ కూడా మెచ్చుతునక.

"మెఱసి యారెడు మిణుగురు పురుగుల వలె

క్షణిక శంపాలతా జన్య కాంతుల వలె

తరగలను తేలిపోయెడు నురగల వలె

నశ్వరమ్ములు నర జీవనమ్ము లిలను"

బతికినంత కాలం రకరకాల తాపత్రయాలతోనే గడిచిపోతుంది. ఒకానొక దీర్ఘ స్వప్నంలాగా జీవితం కరిగిపోతుంది. ఇంక మేలుకోవటం, జీవితాన్ని దిద్దుకోవడం ఎక్కడ? ఎప్పుడు? ఎలా? కనీసం ఇంకమీదనన్నా జాగ్రత్తపడండి అనే

"జరా మరణ రుజా త్రితయమను,

జ్వాలలవిగో చుట్టుముట్టెను

సైపగల తప్పించుకొనగల

శక్తియుక్తులు లేవికన్"

"జీవ యాత్రా ఘటీ యంత్రపు

జీవ ధారలు సన్నగిల్లెను

చివరి ఘడియలు సమీపించెను

శీఘ్రమే మేల్కొనుమికన్"

పద్యంలోని నడక 'ఇంకనైనా త్వరపడండి' అని హెచ్చరిస్తున్నట్లుగా లేదూ? బుద్ధుని బోధనల సారాంశాన్ని మొత్తాన్నీ క్రోడీకరించి చెప్పిన

"దురిత కర్మ లన్నింటికి దూరముంట

పాయకుండగ సత్కర్మ చేయుచుంట

అంతరంగము సతతము అదుపునుంట

ముఖ్యమీ మూడు బుద్ధుల బోధనములు"

పద్యం నిజమైన మణిపూస. బౌద్ధమే కాదు ఏ మతమైనా ఏ ధర్మమైనా బోధించేది మనిషి 'నిజమైన మనిషి' అనిపించుకోవడానికి ఈ మూడింటినీ సాధించాలనే కదా. కొండను అద్దంలో చూపిస్తే చిన్నదిగా అనిపిస్తుంది. అదే నేను చేసిన పుస్తక పరిచయం అనే ఈ ప్రయత్నం. అయితే, నిజంగా 'బంగారపు కొండ' దగ్గరికి వెళితే మనకి ఎంత కావాలంటే అంత బంగారాన్ని తవ్వి తీసుకోవచ్చు అనే అనుభూతి ఈ పద్యాలను చదువుతుంటే కలుగుతుంది. చక్కని ప్రింట్, పిల్లలు, పెద్దవాళ్ళు కూడా చదవడానికి వీలయినంత సైజు అక్షరాలూ, ముద్రారాక్షసాలను దరి చేరనివ్వని శ్రద్ధ, అన్నింటికీ మించి ముందుగానే చెప్పినట్టు మహామహుల ముందుమాటలు, భోజనానికి ముందు ఆకలిని పెంచడానికి, మంచి అరుగుదలకోసం అందించే ఆరోగ్యవంతమైన 'సూపు'లాగా రుచికరమైన శర్మగారి విన్నపం, ఆయా గాథలు ఎవరికి ఎప్పుడు చెప్పబడ్డాయో తెలిపే కథాకథనం, క్లిష్టపదాల వివరణ,




# Would you like to straighten your smile?

## 5 Reasons why braces at our orthodontic practice is right for you

★ ***Ask Friends and Neighbors who they use or who they've heard is the best.***
We've earned our reputation in the community with over 25 years of more than satisfied parents and patients. We're confident that when you ask... our name will be the one they mention.

★ ***The Atmosphere is one that your child likes and you like.***
Ours is a friendly, family atmosphere (Check us out...Anytime)

★ ***The Doctor always communicates with the patient and parent.***
You always receive clear, consistent and understandable communication ... Every Visit!

★ ***Your needs are considered when scheduling and rescheduling appointments.***
We're open 5 days a week, and we have early AM (7am) and evening hours (until 9:00 p.m.) available weekly to accommodate your child's after school activities and/or your hectic schedule.

★ ***You receive assistance with insurance and payment plans.***
We offer in-house interest free budget plans and we can charge your credit card, debit card or flex card monthly for your convenience. We also participate with Care Credit.

We Are In-Network providers with: GUARDIAN, UNITED CONCORDIA, Horizon, MetLife, Aetna, CIGNA
and many more

Sterritt, D'Avanzo, Vives
RARITAN VALLEY
Orthodontics

Somerville/Bridgewater
Branchburg
901 U.S. Hwy 202
Raritan, NJ 08869
908-231-1860
**www.fivestarorthodontics.com**

# $500 off Orthodontic Treatment

Must present this ad at consultation. Not valid with any other offer or prior services.
offer expires July 31, 2011

జాతిరత్నాల వంటి పద్యాలే కాక, అస్సలు బౌద్ధం గురించి ఏ మాత్రం పరిచయం లేని వాళ్ళైనా చదవగానే చారిత్రిక అంశాలతో సహా బౌద్ధాన్ని అవగాహన చేసుకునేలా పుస్తకం చివరలో ఇవ్వబడిన 'బౌద్ధధర్మము–చారిత్రక పరిణామము' అనే అంశంతో పాటు, థేరయాన - మహాయానముల మధ్యనున్న సూక్ష్మభేదాలు, ఈ గ్రంథంలో అనువదింపబడిన బౌద్ధగ్రంథాలలోని సూత్రములు - గాథలు, కృతిలో అనువదించబడ్డ 'దమ్మపద' లోని గాథలు, పారిభాషిక పదాల అకారాది పట్టిక, చివరిలో ఉపయుక్త గ్రంథసూచి ఇవన్నీ చూస్తుంటే, మంచి రీసెర్చి గ్రంథాన్ని చదివిన అనుభూతి మిగులుతుంది. చివరిగా, ఎందుకో చదవగానే నాకు కంటి నీరు రప్పించిన ఒక పద్యంతో ముగిస్తాను.


"తల్లిదండ్రుల గొల్చు వర్తనము వరము
చెడు పనుల నెల్ల వేళల విడుటె వరము
ప్రత్యహము విపశ్యన మలవడుటె వరము
ధర్మమును వీడకుంట ప్రత్యక్ష వరము"
అంత్య కాలాన పుణ్య మత్యంత వరము"

ఇంతవరకూ శర్మగారి పద్యం. ఇంక నా ముగింపు ...

"ఇట్టి గ్రంథములపైనుండు ప్రియము వరము"

---





This Page is sponsored by Pediatric and Adolescent Care Associates

Pediatric and Adolescent Care Associates

Ravi S. Chennapragada, MD, FAAP

Board Certified in Pediatrics
Experienced and individualized care

Daytime, evening, or weekend appointments available

On call 24 hours a day, 7 days week for emergencies
Free pre-natal consultation
Most insurance plans accepted

Attending pediatrician at:
Robert Wood Johnson University Hospital ▪ St. Peter's Medical Center
JFK Medical Center ▪ Somerset Medical Center

▪ Two convenient locations ▪

676 Route 202-206 North, Building 2
Bridgewater, New Jersey
(908) 927-1155

1667 Oak Tree Road
Edison, New Jersey
(908) 927-1155

## 2012 Sankranthi Competition Winners and Youth Volunteers

| Competition | Category | First Prize | Second Prize | Third/Fourth Prize |
|---|---|---|---|---|
| Rangoli (Muggulu) | Sub-Junior | Sruthi Manikonda | Supriya Mamidi | |
| | Junior | Kruthika Chintamani | Uttara Vajinepalli | |
| | Senior | Vinita Manda | | |
| | Adults | Vani Dharmaji | Satya Vaddiparti | |
| Bommala Koluvu | | Srinidhi Mallapragada | | |
| Sankranthi Vantalu | Bobbatlu | Praveena Mamidi | Meher Kiran | |
| | Vadalu | Nagamani Dharba | Meena Kurcheti | |
| Poster Competition | | Pranav Dharba | Indu Vaddiparti | |
| Fancy Dress | Sub-Junior | Aasha Yeluri | Pranav Manikonda | Trisha Cherukuri (3rd) |
| | | | | Brinda Yerrabali (4th) |
| Telugu Text Reading | Senior | Ankita Veta | Abhi Tadakamalla | |
| | Junior | Panchajanya | Sriya Bapatla | |
| | Sub-Junior | Lalasa Rachapudi | Srilaasya Rayini | |
| Telugu Poem Recitation | Senior | Ankita Veta | | |
| | Junior | Panchajanya | Suhas Etigunta | |
| | Sub-Junior | Pranav Manikonda | Lasya Cheruvu | Amulya Natchukuri(3rd) |
| Telugu Speaking | Senior | Ankita Veta | Srilaya Bhavaraju | |
| | Junior | Panchajanya | Gopikrishna Rayini | |
| | Sub-Junior | Lalasa Rachapudi | Amulya Natchukuri | |

| Youth Volunteers | | |
|---|---|---|
| Anuja Gedala | Nikhit Kethidi | Vamsi Eppanapally |
| Lalit Akella | Maya Tatikola | Shruta Komaravolu |
| Jyotsna Grandi | Prerana Madiraju | Manasa Grandi |
| Saikumar Medicherla | Vamsi Suryadevara | Sravya Gummaluri |
| Ashrita Matta | Vinita Manda | |

### Hanish Polavarapu

Thirteen Indian American students were honored as part of the YoungArts program of the National Achievement in the Arts. Three Indian-Americans were selected to the group of 152 finalists, whereas the rest were awarded Honorable Mention and Merit Awards. The finalists represent the top 3 percent of more than 5,000 applicants, establishing themselves as the best artists in the nation. One of the three finalists is a New Jersey resident, Hanish Polavarapu of Siddhendra Kuchipudi Art Academy and student of Smt. Guru Swathi Gundapuneedi (TFAS Life Member), who was selected for the dance category. The finalists attended YoungArts Week in Miami from January $8^{th}$ to January $14^{th}$. The weeklong celebration featured master classes taught by world-renowned artists, as well as performances and exhibitions. Hanish, currently a senior in high school, has performed in programs conducted by TFAS on many occasions, and is a well established and rising dancer in the East Coast. Hanish completed his Rangapravesam in September 2011, and plans to continue his dance in the future. By achieving such a wonderful and prestigious honor by being counted as one of the top artists in the United States, Hanish has made the Indian Community proud.






### Padmaja Tanna, Junior at Piscataway High school

Padmaja Tanna junior at Piscataway High school, daughter of Vasant Naidu Tanna, TFAS Membership Chair, was selected for "Governor's School of New Jersey". Governor's School of New Jersey is a unique summer program committed to meeting the educational needs of academically talented high school students who have completed their junior year. Earlier she got President's award in Elementary school and Middle school; she is very much interested in Medical education.









---





## జీవన పరిమళం

జె. శ్యామల

"నర్సాపూర్ ఎక్స్ ప్రెస్" కోసం ఎదురు తెన్నులు చూస్తుండగా హటాత్తుగా నళిని కనిపించింది.

"హాయ్..." ఇద్దరం ఒకేసారి అన్నాం. ఆ తర్వాత "ఎన్నాళ్ళకెన్నాళ్ళకు" అనుకున్నాం. వాళ్ళూ ఈమధ్య హైదరాబాద్ వచ్చేసారుట. మాట్లాడుకుంటుండగానే నర్సాపూర్ ఎక్స్ ప్రెస్ వస్తున్నట్లు అనౌన్స్ మెంట్ వినిపించింది. మొబైల్ నెంబర్లు ఇచ్చి, పుచ్చుకుని విడిపోయాం. నళిని వెళుతుండగా తన జడలోని మల్లెలు ఘుమ ఘుమలందించి మరీ "బై" చెప్పాయి. నడుస్తున్న నాతో పాటే ఆలోచనలూ నడవసాగాయి. నళినికి మల్లెలంటే బోలెడంత ఇష్టం. మల్లెల సీజనంతా ఆమె జడలో మల్లెలు జాతర చేసేవి. ఇప్పుడూ ఆ ఇష్టం అలాగే ఉందన్నమాట. రైలెక్కి సీటు చేరాసే కానీ నా ఆలోచన గుప్పెడు మల్లెల ఘుమ ఘుమల్ని వీడటం లేదు. పూల పరిమళాలకు సాటి ఏముందీ? మల్లెల మాలలో మల్లెలకు చెల్లెలుగా మరువం చేరి అందాన్ని, పరిమళాన్ని రెట్టింపు చేస్తుంది. వేసవిలో మా ఇంట్లోని సన్నజాజి తీగె గుత్తులుగా వికసించి, గుమ్మం ముందుకు రాగానే మత్తెక్కించే వైనం మదిలో మెదిలింది. అంతలోనే నా స్నేహిత అవని వాళ్ళింట్లో రాత్రిరాణుల (నైట్ క్వీన్) గుబాళింపు పలకరింపు గుర్తొచ్చింది. ఆ తర్వాత సింహాచలం వెళ్ళినప్పుడు ఆఘ్రాణించిన సంపెంగల సువాసన సుతారంగా స్మృతి పథాన నిలిచింది. చిన్నప్పుడునాకు జెడ వేయడానికి అమ్మ కొన్న మొగలి పువ్వులు గుర్తొచ్చి మనసు పరిమళించింది. ఇటీవల నేను సందర్శించిన అహోబిలం కొండల్లోని అడవి పూల వాసనను మనసు నెమరు వేసింది. ఒకటా, రెండా . . .ఎన్ని రకాల పూలో, ఎన్ని వాసనల ఊసులో! వాసన లేని పూలూ ఉన్నా సుగంధ సుమాల పైనే మన మనసు సుమా. అందుకే "పూవుకు తావి అబ్బినట్లు" అన్నారు పెద్దలు.

అంతలో టి. సి. వచ్చాడు. అతడితో పాటే సిగరెట్ కంపూ వచ్చింది. 'కంపు' పదం వాడుకలో చెడు వాసనకు వాడుతున్నాం కానీ 'కంపు' అంటే 'గంధం' అని నిఘంటువు చెబుతోంది. 'ఎవరి కంపు వారికింపు' అన్నది ఓ సామెత. చెకింగ్ అయిపోయి టి.సి. వెళ్ళినా ఆలోచనలు మాత్రం నన్ను అతుక్కునే ఉన్నాయి. వాసనలు పూలతోటకే కాదు, వంటింటి సామ్రాజ్యానికీ ఉంటాయి. ఉదయానే కాఫీ, టీ ల వాసనలతోనే కదా మనకు ఉత్తేజం కలిగేది. అటు తర్వాత పోపు వేసినా, దోసె వేసినా, పూరీలు చేసినా, అప్పడాలు వేయించినా, పులిహోర కలిపినా, పాయసం వండినా, ఆఖరికి పచ్చడి చేయడానికి కందిపప్పు వేయించినా వాసనలు అదిరి పోవలిసిందే. నేతి పోపు అయితే ఆ వాసన కమ్మదనమే వేరు. ఆ వాసనలతో ఆకలి రెచ్చిపోవటం ఖాయం. పోపు డబ్బా తీస్తే చాలు ఇంగువ వాసన తనదే గెలుపంటుంది.

'ఇంగువ కట్టిన వస్త్రం' అని ఓ సామెత. ఇంగువ వాసన ఆ వస్త్రాన్ని వదలకుండా అంటిపెట్టుకుని ఉంటుందట. పులుసు, చారు మరుగుతుంటే వచ్చే వాసన మరో రకం, ఇక ఉరగాయల వాసనలైతే ఎంతటి వారినైనా నోరూరిస్తూనే ఉంటాయి. వీటిలోనూ వెల్లుల్లి వేసినవీ, వేయనివి రెండు రకాలు. ఎవరిష్టం వారిది కదా.

ఇక సుగంధ ద్రవ్యాలు లవంగాలు, ఏలకులు, జాజికాయ, జాపత్రి వగైరా, వగైరా. బిర్యాని రుచికి ఇవే మూల కారణాలు. ఫలాల వాసనలు అతి మధురాలు. ప్రతి పండుకూ దానికంటూ ఓ ప్రత్యేక వాసన ఉంటుంది. అయితే కొన్ని పళ్ళ వాసనలు కొంతమందికి గిట్టవు. మిగల మగ్గిన అరటి, జామ పళ్ళ వాసన కొంతమంది అస్సలు భరించలేరు. పనసపండు వాసన పడనివారు కొందరు. మామిడి పండు వాసన, నిమ్మ వాసన చాలా మందే ఇష్టపడతారు.

ఇక దేవుడి పూజలో 'దీపం దర్శయామి' అని దీపం చూపడంతో పాటు 'ధూపమాఘ్రాపయామి' అని అగరు బత్తీ వెలిగించి చూపుతారు. ఈ అగరు బత్తీలు కూడా ఎన్నో రకాల సువాసనలతో తయారవుతున్నాయి. 'శ్రీ గంధాంధారయామి' అని దేవుడిపై గంధం చిలకరిస్తారు. 'గంధము పూయరుగా'అంటూ భక్తి పారవశ్యం చెందుతారు. నీరాజనానికి వాడే 'కర్పూరం' వాసన ప్రత్యేకమైంది.


For the if in life®
Employee Benefit Plans
Executive Benefit Plans
Pension & Profit Sharing Plans
401(k), 403(b), SEP, 412(i) Plans
Health Insurance
Business Buy Sell Insurance
Commercial Insurance
Life Insurance
Long-Term Care Insurance
Disability Income Insurance
IRA, Roth IRA & Annuities
Retirement Planning
Estate Conservation Strategies
Auto and Home Insurance
MetLife®
One Blue Hill Plaza, 2nd Floor
P.O Box 1666, Pearl River, NY 10965
www.joseph.metlife.com
Tel. : 845-620-3115
Cell. : 845-323-3666
Get a Quote FREE
George Joseph
Financial Services Representative
Investment Adviser Representative
e-mail: gjoseph@metlife.com
CA Lic.# OE85378
Metropolitan Life Insurance Company(MLIC), New York, NY 10036.
Some health insurance products offered by unaffiliated insurers through the Enterprise General Insurance Agency Inc.(EGA), 300 Davidson Avenue Somerset, NJ 08873-4175.
Securities and investment advisory services offered by MetLife Securities, Inc. (MSI) (member FINRA/SIPC), and a registered investment advisor. Auto and Home Insurance offered by Metropolitan Property and Casualty Ins. Co. (Met P&C®) and affiliates, Warwick, RI. MLIC, the EGA, MSI and Met P&C® are MetLife companies.
L1210150024[exp0112][AZ,CA,CT,FL,GA,MA,MD,NC,NJ,NY,OK,PA,TX,VA]

గతంలో చంటిపిల్లలకు స్నానం చేయించి సాంబ్రాణి ధూపం వేసేవారు. ఆ వాసన ఎంత బాగుండేదో. ఒకప్పుడు పెళ్ళిళ్ళు పేరంటాళ్ళలో మాత్రమే వాడే పరిమళ ద్రవ్యం (సెంట్) ఇప్పుడు రోజువారీ వాడకమైంది. ఓ సినిమాలో పల్లె కొచ్చిన కోడలు పేడవాసన భరించలేక అందులో సెంటు గుమ్మరిస్తుంది. అయినా పేడదే పైచేయి అని అప్పుడు తెలుసుకుంటుందామె. చెమట వాసనను దూరం చేసే డియోడరంట్స్ లో మళ్ళీ మహిళలవి వేరు, పురుషులవి వేరు. తల నూనెల్లో కూడా జాస్మిన్ వంటి వాసన నూనెలు వేరు. గతంలో వాసన నూనెలంటే మహా గొప్పగా వుండేది. ఇప్పుడసలు తల నూనెల వాడకమే తగ్గిపోయింది. అది వేరే సంగతి. నోటి దుర్వాసన లేకుండా మౌత్ ఫ్రెషనర్లు వాడకం మాత్రం పెరిగిపోయింది. పుస్తకాల్లో పూరేకులు, దుస్తుల బీరువాల్లో అత్తరు సీసాలు, నాప్తలిన్ బాల్స్ ఉంచటం పరిపాటి. అత్తరు వాసన మహోత్తరమని అందరూ ఒప్పుకుంటారు.

అదలా ఉంచితే రోగనివారణకు వాడే మందులకూ వాసన ఉంటుంది. ఆసుపత్రులలో ఉండే వాసనా ప్రపంచమే వేరు. టించర్ అయోడిన్ దగ్గర్నుంచి, అనస్తీషియా వరకూ ఎన్నో తట్టుకోలేని ఘాటు వాసనలు. మందంటే గుర్తొచ్చింది, విస్కీ, రమ్, బీరు వగైరా వాసనలు నిషా బాబులకు మహా ఇష్టమైతే వాటి పరిచయం లేనివారికి వాటి వొడే గిట్టదు.

మన కావ్యాలు, పురాణాలలో నాయికలే సహజ సుగంధ భరితంగా ఉంటారు. 'మనుచరిత్ర' లో వరూధిని పాటలగంధి, అంటే పాటల పుష్పాల పరిమళం ఆమె తనువుకు ఉంటుందన్నమాట. పురాణాలలో 'యోజనగంధి' ప్రస్తావన కూడా ఉంది. అంటే ఆమె తనువుకుండే సువాసన ఒక యోజనదూరం వరకు వ్యాపించి ఉంటుంది. అలాగే మత్స్య గంధి. అసలు ఈ వాసనలన్నీ తెలుసుకోవడానికి మూల భూతమైంది ముక్కు. దానికి ఉండే ఘ్రాణ శక్తి అంటే వాసన గ్రహించే శక్తివల్లే మనం ఇన్ని వైవిధ్య భరితాలైన సుగంధాలను, దుర్గంధాలను గుర్తించగలుగుతున్నాం. ఈ ఘ్రాణశక్తి ఎంత గొప్పదంటే, పక్కింట్లో పాలు పొంగినా లేదా పప్పుమాడిన వాసననే కాక అంతకన్నా గొప్పగా కూడా పని చేస్తుంది. నిద్రలో కూరుకుపోయిన కుంభకర్ణుడు కూడా ఆహారవాసనలు నాసికాపుటాలకు తగలగానే నిద్ర పటాపంచలై ఆకలాకలని లేచి ఆవురావురుమని తిని, ఆపైన అసలు విషయం విన్నాడట.

అయితే ఈ ఘ్రాణశక్తి విషయంలో జంతువులు, మనుషుల్ని మించిపోయాయి. ఎక్కడ ఆహారం ఉన్నదీ, ఎక్కడ శత్రువు పొంచి ఉన్నదీ వాసనతోనే పసిగట్టగల సామర్థ్యం వాటికి ప్రకృతి సిద్ధంగానే ఉన్నది. నేరస్తులను పట్టుకోవడంలో ప్రత్యేకరకం కుక్కలే మనిషికి సాయపడుతున్నాయని, నేరపరిశోధకశాఖలో జాగిలాల పాత్ర సాటిలేనిదని మనం గుర్తుంచుకోవాలి. నేటి కాలుష్య ప్రపంచంలో దుర్గంధాల బెడద ఎక్కువైంది. గ్యాస్ వాసనలు, రబ్బరు, ప్లాస్టిక్ కాలిన వాసనలు, చెత్తవాసనలు మనిషిని అనారోగ్యానికి గురిచేస్తున్నాయి. వీటిని అదుపు చేయవలసిన కర్తవ్యం మనదే. ఇంటిపేరు కస్తూరివారు, ఇంట్లో గబ్బిలాలకంపు అని ఒక సామెత. అలా కాకుండా ఉండాలంటే డియోడరెంట్లు, సెంట్లు, సబ్బులు, లోషన్లు, క్రీములు, పౌడర్లు వాడి మనిషి ఘుమఘుమలాడితే చాలదు. మనసు కూడా ఘుమఘుమలాడాలి.

మన వ్యక్తిత్వ ప్రవర్తన పరిమళభరితంగా ఉండాలి. అప్పుడే ఇతరుల హృదయాల్లో మన గురించిన స్మృతి, సుగంధంలా నిలిచి ఉంటుంది.

ఆలోచనల్లో అలిసిన నన్ను నిదురమ్మ పిలిచింది.

---

"అయ్యయ్యో ఇప్పుడు మీరు పగలకొట్టిన గ్లాసు ఐదు వేల సంవత్సరాల నాటిది" ఘొల్లుమన్నాడు మ్యూజియం ఉద్యోగి పాపారావుతో.
"హమ్మయ్య... బ్రతికించారు ఇంకా కొత్తదేమోనని భయపడి చచ్చాను" నిట్టూరుస్తూ అన్నాడు పాపారావు.

***

"నాకు పదిమంది పిల్లలు పుట్టిన తరువాత తెలిసింది మాఆయనకు నా మీద ప్రేమ అనేది బొత్తిగా లేదని" అంది కమల. "ఇంకా నయం ప్రేమ ఉంటే ఇంకా ఎంత సంతానభాగ్యం కలిగేదో" అంది రాగిణి.

## సంక్రాంతి పండుగ విశిష్టత

**నేదునూరి రమాదేవి**

సంక్రాంతి ముచ్చటగా మూడు రోజులు, భోగి, సంక్రాంతి, కనుము అని వ్యవహరించే చాల పెద్ద పండుగ. డిసెంబరు 16 నుండి ధనుర్మాసం ప్రారంభం అవుతుంది. నెల పట్టామంటారు. ఈ ధనుర్మాసం నెలరోజులు, విష్ణుమూర్తి ఆలయాలలో, వేకువ ఝామున పూజారులు ఆండాళ్ తల్లి, శ్రీ రంగనాధుని పై ఆలపించిన పాశురాలు చదివి, పూజాదికాలు నిర్వహిస్తారు. అనంతరం స్వామి వారికి పులిహోర చక్కెరపొంగలి, వడలు, మిరియాలతో చేసిన కట్టు పొంగలి నివేదన చేసి, ప్రసాదంగా భక్తులకు పంచిపెడతారు. భోగిపండుగ రోజున ఆండాళ్, రంగనాధస్వామి వార్లకు వైభోగంగా కళ్యాణం జరిపిస్తారు. భక్తులు తిలకిస్తారు.

సంక్రాతిశోభ నెలరోజులు ముందునుంచే ప్రారంభం అవుతుంది. పండువెన్నెల కాంతులు విరజిమ్మే తొలిమంచు కురిసే వేళలో, చిరుగాలులు వింజామరల్లా వీచే తెల్లవారు ఝామున ఇంటి ముంగిట లోగిలిలో, పేడ కలిపిన నీటితో కళ్ళాపి జల్లిన హరితవర్ణపు నేలమీద ముత్యాల ముగ్గులు, రత్నాల ముగ్గులు తేటతేట తెలుగులా, ధవళకాంతుల సోయగాలతో పరవశించే, ప్రకృతి కాంతలా "వనితల్ నేర్వరాని విద్య కలదే" వనితలు అలవోకగా వేసే వయ్యారాల ముగ్గులు, సప్త వర్ణాల కలయికతో రమణీయంగా శోభాయమానంగా ఉంటుంది.

సంక్రాంతి పండుగలో విశేషమేమిటంటే నెలరోజులు గొబ్బెమ్మలు పెడతారు. గోమయం (ఆవుపేడ) తో గుండ్రంగా ఐదు ముద్దలు చేసి పసుపు, కుంకుమ, బియ్యపు పిండి అద్ది, నాలుగు వైపులా బంతి, చేమంతి, మందార పువ్వులతో అలంకరించి ముగ్గుల మధ్యలో అమరుస్తారు. సందెవేళ "సందె గొబ్బెమ్మ" తయారుచేసి పీటమీద ముగ్గువేసి మధ్యన ఉంచుతారు. కన్నె పిల్లలు పట్టులంగాలు, ఓణిలు ధరించి, పూలదండలు, జడకుప్పెలతో అందంగా ముస్తాబు అవుతారు. గొబ్బెమ్మల చుట్టూ తిరుగుతూ "గొబ్బియళ్ళో సఖియ వినవే, చిన్ని కృష్ణుని చరితము కనవే" , "కొలని దోపరికిని గొబ్బిళ్ళో, యదుకుల స్వామికిని గొబ్బిళ్ళో" అని మురళి లోలుని మోహనంగా పాడతారు. చివరగా "మొగలి పువ్వంటి మొగుణ్ణివ్వవే" అంటూ కన్నెపిల్లలు, సిగ్గు దొంతరలమధ్య, ముసిముసి నవ్వులతో మురిపెంగా ఒకర్ని ఒకరు చూసుకుంటూ, వయ్యారాలు ఒలకబోసుకుంటూ, లయబద్ధంగా చేసే నృత్యకోలాటాలతో, చప్పట్లతో ప్రాంగణమంతా మారుమ్రోగి పోతుంది. తరువాత గొబ్బెమ్మలను పూజించి, హారతిచ్చి నివేదించిన ప్రసాదం అందరు ఆరగిస్తారు.

సంక్రాంతి మూడు రోజుల పండుగ. పుష్యమాసంలో మొదటి రోజు భోగి పండుగ. ఇంద్రదేవుడు కరుణించి నందువల్ల వర్షాలు కురిసి, వర్షాల వల్ల కలిగిన పంటలు కనుక మనము భోగి పండుగను జరుపుకుంటాము. సమృద్ధి గా పండిన వరిపంట ధాన్యాన్ని ముందు వసారాలో భద్రపరుస్తారు. వడ్లకంకులను గుత్తిగా అల్లి, వాటిని భూతదయగా పిచ్చుకలకోసం సావడిలో వేలాడకడతారు. భోగినాడు తెల్లవారు ఝామున భోగిమంటలు వేసుకుంటూ చలికాచుకుంటారు. అభ్యంగన స్నానాలు చేసి కొత్త బట్టలు కట్టుకుంటారు. భోగి సంక్రాతిని ఆహ్వానిస్తూ బొమ్మలకొలువు అమరుస్తారు. కొత్త బియ్యంతో పొంగలి వండుతారు. దేవుడికి నైవేద్యం పెట్టి అందరూ ఆరగిస్తారు. భోగి రోజు సాయంత్రం పిల్లలకు భోగిపళ్ళు పోస్తారు. హారతిచ్చి దీవిస్తారు. పేరంటం చేస్తారు.

రెండో రోజు సంక్రాంతి పెద్ద పండుగ. సూర్యుడు ధనురాశిలో ఉండగా ధనుర్మాసం ఆరంభమవుతుంది. సూర్యుడు మకరరాశి లో ప్రవేశించి నపుడు "మకర సంక్రమణం " అవుతుంది కనుక "మకర సంక్రాంతి" అని వ్యవహరిస్తారు. దీన్ని పితృదినంగా, పర్వదినం గా భావించి, గుమ్మడిపళ్ళ దానాలు, స్వయంపాక దానాలు పెద్దల పేరిట చేస్తారు. నారదుడిలా అలంకరించుకున్న హరిదాసులు" హరిలో రంగ హరి" సంకీర్తనతో ముంగిట్లో నుంచుని గానం చేస్తారు. నెత్తిమీద పూలు చుట్టుకున్న హరిదాసుల మెరసే చెంబులో ఇంటి ఇల్లాలు బియ్యం పోస్తుంది. జంగందేవర "డూ డూ బసవన్నను" చక్కగా అలంకరించి, గంగిరెద్దు మేళం ఇంటికి తీసుకొచ్చి, బుడబుక్కల వారు, అయ్యగారికి దణ్ణం పెట్టూ

అమ్మగారికి దణ్ణం పెట్టూ అనగానే బసవన్న చేసే విన్యాసాలు, వంగి చేసే దణ్ణాలకు, పిల్లలంతా ఆనందంతో కేరింతలు కొడతారు. పెద్దలు మురిపెంగా వాటిమీద రంగురంగుల బట్టలు వేస్తారు. సంక్రాంతి వేడుక పండుగ, గాలిపటాల పోటీలు కోలాహలంగా సాగుతాయి. సంక్రాంతి బొమ్మల కొలువును, వరసల పేర్పును తీర్చి దిద్దటంలో ఇల్లాలి నేర్పు, ఓర్పు, కళానైపుణ్యం ఉట్టి పడుతుంది. సంస్కృతి, సంప్రదాయాలకు విలువనిచ్చే బొమ్మల కొలువులో ముందుగా విఘ్నేశ్వరుడు, శివుడు, పార్వతి, లక్ష్మి, సరస్వతి, సీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి బొమ్మలు కొలువు తీరాలి తప్పనిసరిగా. కొండపల్లి బొమ్మలు, ఏటికొప్పాక, దశావతారాలు, రాసలీలలు, దేశనాయకులు, వింతలుగొలిపే వేడుకైన బొమ్మలు, జంతువులు, పక్షులు మొదలైనవి ఎన్నెన్నో కనులవిందును చేస్తాయి.

ప్రతిదినము బొమ్మలకొలువుకు పూజాగృహము వలెనే నైవేద్యం పెడతారు. సంక్రాంతి పండుగకు పుట్టింటికి కొత్తగా పెళ్ళైన అమ్మాయిలు, కొత్త అల్లుళ్ళు వస్తారు. నువ్వుల నూనె తలమీద పెట్టుకుని అందరు తలంటి స్నానం చేస్తారు. అల్లుళ్ళు, కూతుళ్ళు, పెద్దలు, పిల్లలు అందరు నూతన వస్త్రములు ధరిస్తారు. పిండివంటలతో విందు భోజనాలు ఆరగించి అంతా కలిసి ఆనందోత్సాహాలతో, పండుగ ఉత్సాహంగా జరుపుకుంటారు. సాయంత్రం బొమ్మలకొలువు పేరంటంలో ముత్తయిదువులకు పసుపు, కుంకుమ, శనగలు, అరటిపళ్ళు, తమలపాకులు వాయినాలు యిస్తారు. వేడుకలు చేసుకుంటారు.

ఇక మూడవ రోజు కనుము. ఇది పాడి పశువుల పండుగ, వ్యవసాయం చేసే రైతుల పండుగ. ఆవులను, గేదెలను కడిగి, పసుపు కుంకుమలతో గోపూజ చేస్తారు. రేయనక పగలనక కష్టించి పనిచేసే రైతులకు సహాయ సహకారాలు అందించే, పాడి పశువులను చక్కగా అలంకరించి, నొగసుగా మెడకు కాళ్ళకు మువ్వలు కడతారు. పాలపొంగలి వండి కులదైవములకు, పశువుల కొట్టములోని పశువులకు, నైవేద్యం పెట్టి, తమ పొలాల సరిహద్దుల్లో చల్లుతారు. ఎవరి ఆచార వ్యవహారాలను వాళ్ళు అనుసరిస్తారు. కనుమ పండుగరోజు కోడి పందాలు ఆడతారు. సంక్రాంతి ఆనందాల పండుగ. సౌభాగ్యాలు సిరులు ఇచ్చే శుభ సంక్రాంతిని ఆనందోత్సాహాలతో జరుపుకుందాము.


# Livingston Pediatrics

*You are our top priority!*

American Academy of Pediatrics

About Us . . . We handle the health care needs of infants, children and adolescents. Prenatal counseling is also available.

We will do our best to see that your child's health needs are served appropriately and quickly. Our practice has an experienced staff available to answer your questions.

Full modern office with electronic medical records.



**Dr. Ramalakshmi Yeramilli, MD**
Member of the AAP,
Board Certified in Pediatrics
Robert Wood Johnson University Hospital
St. Peters University Hospital, New Brunswick

www.livingstonpediatrics.com

**New Patients Welcome!**

**We handle the health care needs of infants, children and adolescents.**

**732-246-7171**
345 Livingston Ave.
New Brunswick, NJ 08901
Fax: 732-246-8974
Habla español, Hindi, Telugu

Office hours:
Monday - Saturday
Evening appts. available
By appointment only

Accepting Most Insurances

## వెలుగు (కథ)

**నిడదవోలు మాలతి**

అమావాస్య చీకట్లని చీల్చుకుని వెలుగురేకలు నాలుగు దిక్కులా పరుచుకుంటున్నాయి నింపాదిగా.

వల్లరి పక్కమీంచి లేచి, వెనకవరండావేపున్న తలుపు బార్లా తీసి, వంటింట్లోకి వెళ్లింది. ఫిల్టరులో కాఫీ పొడేసి, నీళ్ళు కాచి పోసి, స్నానాలగదిలోకెళ్ళి టూత్ పేస్ట్ బ్రష్షుమీద పెట్టుకోబోతూంటే వచ్చిపడిందో పురుగు. హఠాత్తుగా ఎక్కడినుంచి వచ్చిందో అది, ఆవిడమొహంమీదుగా ఎగిరి ఎదురుగా ఉన్న అద్దంమీద వాలింది ఒయ్యారంగా. ఆవిడ ఓ క్షణంసేపు దీక్షగా ఆ పురుగువేపు చూసి, తరవాత అటూ ఇటూ చూసి, పక్కనున్న తువాలందుకుని దాన్ని బయటికి తోలడానికి ప్రయత్నించింది. ఆ పురుక్కి కూడా అప్పుడే తెల్లారిందేమో అది హుషారుగా అద్దంమీంచి గోడమీదకీ, గోడమీంచి షవర్ కర్టెన్‌మీదకీ గెంతులేయడం మొదలెట్టింది. రెణ్ణిముషాలపాటు దున్నలతో దొమ్మీ ... ఆ తరవాత వల్లరి మరోసారి దీక్షగా దాన్ని చూసింది. దానిభాషలో అది హీహీ, హాహా అనుకుంటోందనిపించింది కూడా. తనకి మాత్రం తెల్లారి లేస్తూనే ఈ సంతేమీ అంత సరదాగా అనిపించలేదు. "నీ ఖర్మ. నీ ఇష్టం ఒచ్చినంతసేపు నీ దొమ్మరాట ఆడేసుకు ఫో," అనుకుని పళ్లు గరగరా తోముకోడం మొదలెట్టింది.

మామూలుగా అమెరికాలో ఇళ్లు చిట్టడవుల్లోనూ, కారడవుల్లోనూ ఉండకపోయినా, చీమలూ, కాకులూ దూరడానికి వీల్లేకుండానే కడతారు. ఆవిడకి ఈ ఇళ్ళంటే నవ్వు. గట్టిగా తంతే కూలిపోయే అట్టగోడలూ, పెద్ద పెద్ద అద్దాలతలుపులూ పెట్టి ఇళ్లయితే కడతారు కానీ పైరుగాలి రిమరిమలు కాకపోతే పోనీ పైన్ కొమ్మల్లోంచొచ్చే ఈదురు గాలయినా చొరలేనంత పకడ్బందీగా కడతారు. అందుకే తను లేవగానే పడగ్గది వెనకతలుపూ, ముందుగదిలో patio తలుపూ బార్లా తీసేస్తుంది. కనీసం ఎండెక్కేవరకూ అయినా గాలాడుతుంది బయటికీ లోపలికీ అని.

ముందుగదిలో గాజుతలుపు వెనక జల్లి తలుపుంది. వెనకవేపు పడగ్గదిలో కూడా అలా జల్లితలుపు పెట్టించుకుంటే, ఈగల్నీ దోమల్నీ తదితర జీవసంతతినీ జల్లించేసి, ఫ్రెష్, శీతలవాయులని మాత్రమే లోనికి పంపుతుందని చాలామందే సలహా ఇచ్చేరు కానీ తనకి నచ్చలేదు. "పోస్లెద్దురూ. అవి మాత్రం జీవులు కావేమిటి. వస్తాయి, పోతాయి చుట్టాల్లాగే. అవేమీ నాఇంట్లో కాపురాలు పెట్టేయవు కదా. ఇది వాటికి కేవలం రాదారీ మాత్రమే," అంటూ వచ్చింది. నిజానికి తను ఆతలుపు తీసినందువల్ల తండోపతండాలుగా దోమలు వచ్చి పడిపోలేదెప్పుడూ. ఇప్పుడే, అదీ ఈ ఒక్క పురుగే వేంచేసిందిలా. దారి తప్పి కావచ్చు.

ఆలోచిస్తూ ఆ పురుగుని మరోసారి పరీక్షగా చూసింది ఆవిడ. దీనిపేరేమిటయి ఉంటుందో! సీతాకోకచిలుకలా రెక్కలున్నాయి



కానీ సీతాకోకచిలుక కాదు. ఈగలా నల్లగానే ఉంది కానీ ఈగ కంటే బాగా పెద్దదిగా ఉంది. పోతుటీగలు అని ఉంటాయి కానీ ఇది బాగా పెద్దదిగా ఉంది. తను స్నానాలగదిలో దీపం వెయ్యగానే వచ్చింది, అద్దంమీద దీపానికి దగ్గరగా వాలింది. శలభమో దీపంపురుగు అంటే ఇదేనేమో. దీపప్పురుగులు ఎలా ఉంటాయో ...ప్చ్. ఏమిటో ఇండియా వదిలి వచ్చేసింతరవాత అన్నీ మర్చిపోతోంది. ఆఖరికి తను తెలుగుదాన్నన్న సంగతి కూడా వాళ్లూ వీళ్లూ ఏ దసరాకో దీపావళికో పిలిస్తే తప్ప గుర్తు రావడం లేదు.

ఆ పురుగువేపు మరోమారు చూసింది. దీపానికి దగ్గరగా తచ్చాడుతోంది కనక దీపం తీసేస్తే పోతుందేమో అన్న ఆలోచన వచ్చి, దీపం ఆర్పేసి, మౌనప్రార్థన చేస్తున్నట్టు రెండు నిముషాలాగి, మళ్లీ దీపం వేసింది. పురుగు కనిపించలేదు. హమ్మయ్య, పోయింది అనుకుని, గబగబ పళ్లు తోమేసుకుని, కాఫీ కప్పుతో కంప్యూటరుముందు కూర్చుంది ఆనాటి వార్తలూ విశేషాలూ, యమ్మెస్ కిటికీలో బంధుదర్శనాలూ ... ఆలా చూస్తూ

# BALACHANDAR JAYARAMAN

**CERTIFIED PUBLIC ACCOUNTANT**
**BUSINESS CONSULTANT**
**282 SAVOY AVENUE**
**EDISON, NJ 08820**

**Email: balajayaraman@msn.com**
**732-539-0924 (tel)**
**732-382-3151 (fax)**

**Member: AICPA**
**Member: NJSCPA**

**Licensed as CPA in NJ & IL**



**Free Initial Consultation** **Low Cost / High Quality Service**

**Prompt & Individual Attention by a CPA**

**On-Time Performance** **High Customer Satisfaction**

- Tax Planning and Preparation
- Accounting and Auditing Services
- New Business Setup
- Financial Statements: Compilations, Reviews & Audits
- Sales Tax and Payroll Tax Returns
- Financial and Compliance Services for Government Programs
- For Corporations, Partnerships, Individuals, LLC/ LLP & Non-Profits

CALL ME AT 732-539-0924

కళ్ళెత్తి చూస్తే, ఎదురుగా గోడమీద ఆ పురుగు మళ్లీ ప్రత్యక్షం! ఇదెక్కడి గోల అని కొంచెంసేపు విసుక్కుని, సరే, ఈ క్షుద్రకీటకంకోసం నావిలువైన కాలాన్ని వెచ్చించడమేమిటి అని తనకి తనే బుద్ధి చెప్పుకుని, మెయిలు తెరిచింది.ఆ మానవురాలు తనని అలా నిర్లక్ష్యం చెయ్యడం అవమానకరంగా భావించిందేమో, ఆ పురుగు గోడమీంచి చటుక్కున ఎగిరిపోయింది. అలా ఎగిరిపోతున్న ఆ జీవాన్ని చూస్తే, తనకి ఆనందమూ, బాధా కూడా కలిగేయి. ఆనందం పోతోంది కదా అని, బాధ దానిమనసు నొప్పించేసేమోనని. అలా అనేక మిశ్రమఆలోచనలతో సతమతమవుతూ ఓ గంటసేపు పీసీ-కి గరుడసేవ చేసి టీవీ చూద్దాం అని ముందుగదిలోకి వచ్చి ఇటు తిరిగితే మళ్ళీ ఆ పురుగు జల్లితలుపుమీద ప్రత్యక్షం! ఆవిడకి ఏం చెయ్యాలో తోచలేదు. అట్టే ఓనిముషంపాటు తేరిచూసి, ఊరుకోడానికే నిశ్చయించుకుంది. రెండో కాఫీ సేవిస్తూంటే కళ్లు గదిలో నల్దిక్కులా తిరుగుతున్నాయి. అనుకోకుండానే, తను ఆ పురుగుకోసం చూస్తోంది. చుట్టాల్లేనమ్మ దయ్యాల్ని పట్టుకు ఏడ్చినట్టు, మళ్లీ అనుమానం. ఆ జల్లితలుపు మూలంగా ఆ పురుగు కానీ కళ్లు కానక, దిక్కు తోచక బయటికి పోలేక కొట్టుకుంటోందేమో అని. లేచి వెళ్లి, జల్లితలుపు కాస్త పక్కకి తోసి దాని విడుదలకి తగిన ఏర్పాటు ఏర్పాటు చేసింది. మరి ఆ పురుక్కి. ఆవిడ సహృదయత అర్థం కాలేదో, అసలు బయటికి వెళ్ళే ఉద్దేశ్యం లేదో, ఇప్పుడే కాదనో … కదల్లేదు.

పసిబాలుడు తల్లిగుండెలకి హత్తుపోయికున్నట్టు ఆ జల్లితలుపుకి అతుక్కుపోయిన ఆపురుగుని చూస్తుంటే వల్లరికి మరో అనుమానం వచ్చింది. ఒకవేళ ఆ జల్లికన్నాల్లో దానికాళ్ళు ఇరుక్కుపోయి, ఎగర్లేకపోతోందేమో అని. దగ్గరికి వెళ్లి సందేహిస్తూనే సుతారంగా ఓ రెక్కమీద తగిలీ తగలనట్టు వేలేసి చూసింది. దానికేమీ ఆనినట్టు లేదు తన ఆదుర్దా. అది నిదానంగా ఒక మిల్లీమీటరు ఓపక్కకి జరిగి, సద్దుకుని, రెక్కలు పరుచుకుని సుఖాసీనురాలయింది విలాసంగా.

వల్లరి నిట్టూర్చింది. అయ్యో పాపం దారి తప్పి నాలుగ్గోడలమధ్యకి వచ్చేసింది అంటూ ఇనుమడించిన జాలితో సాయం చేయబోతే అదేమో మరింత షోకులు పోతోంది. ఇటు దయచేయి తల్లీ అని దారి చూపించినా కదలడం లేదు. బయట అంత విశాలప్రపంచం, ప్రకృతిసిద్ధంగా సూరీడు వెదజల్లిన వెలుగూ అన్నీ వదిలేసి, ఎందుకిలా ఈ నాలుగ్గోడలమధ్యా ఇరుక్కోడం? గాలాడని ఈయింట్లో ఈ కృత్రిమనియాన్ వెలుగులో అది పొందుతున్న ఆనందం ఏమిటో … …. అది దీపం పురుగే అయితే, దీపంకోసమే లోపలికి వచ్చి ఉంటే, మరి ఈ దీపంకంటే శతాధికంగా వెలుగు బయట ఉంది కదా. ఏంటో మనుషులని అంటాం కానీ పురుగులు కూడా అంతేలా ఉంది. చిన్న కంతలోంచి కనిపించే రవంత వెలుగుకోసం అంత తాపత్రయం, అక్కడేదో తట్టెడు దివ్య వెలుగునొల్లుకుందాం అనుకుని ఆ కంతలోకి దూరడం. "బుద్ధిహీనురాలా, ఇదుగో, ఇటూ దారి, పో, స్వేచ్ఛగా హాయిగా తిరుగు ఆరుబయట" అని చెప్తే వినకుండా ఇదేం రోగం? హుమ్ అనుకుంటూనే తన కార్యక్రమాల్లో పడిపోయింది ఆవిడ.


వల్లరి ఊళ్ళో పనులు పూర్తి చేసుకుని ఇంటికొచ్చేసరికి నాలుగయింది. ఇంటికొచ్చి, ఏసీ వెయ్యడానికి అద్దాలతలుపు మూయబోతూ జల్లితలుపుమీద పురుగుకోసం చూసింది. అది కనిపించలేదు. హమ్మయ్య, వదిలింది అనుకుంటూ, ఏసీ పెట్టుకుని సోఫాలో కూలబడి అద్దాలతలుపువేపు చూసింది. పురుగు తలుపువార కార్పెట్‌మీద పడి ఉంది. అయ్యో అనుకుంటూ దగ్గరికెళ్లి చూసింది. సందేహం లేదు. దానిజీవితం ముగిసింది. ఇది హఠాన్మరణమా, దుర్మరణమా, ఆత్మహత్యా, దీనిచావులో తనకి పాలేమయినా ఉందా, ఉంటే దానిచావు హోమిసైడా, మాన్ స్లాటరా ?? … వల్లరి ఆలోచిస్తూ, ఆపురుగుని తీసి బయట పడేసింది. హుమ్. ఈ మాయామేయ జగత్తులో ఒక చిన్న కీటకంయొక్క పాత్ర ముగిసింది. దాదాపు మూడుగంటలసేపు తనని అలరించి, విసిగించి, ఉడికించి, ఏడిపించినంత పని చేసి వెళ్ళిపోయింది. పాపం అనుకోవాలో థాంక్స్ చెప్పుకోవాలో … కొందరు మనింటికి వచ్చినప్పుడు సంతోషంగా ఉంటుంది. కొందరు వెళ్లిపోయేక సంతోషంగా ఉంటుంది … చిన్నగా నవ్వుకుంది. మర్నాడు ఉదయం మామూలుగానే తలుపు తియ్యబోతూంటే ముందురోజు ప్రహసనం

గుర్తొచ్చి కాస్సేపు ఆగింది. తరవాత నెమ్మదిగా తలుపు సగం మాత్రం తెరిచి, తొంగి చూసి, ఏ జీవుడూ కనపడలేదని నిర్ధారణ అయేక, వల్లరి తన దినచర్యలో పడింది. మామూలుగానే కాఫీకప్పుతో కంప్యూటరుముందు కూర్చుని మౌస్ మీద చెయ్యేసింది. మరుక్షణంలో చేతిమీద వాలింది మరోపురుగు పెంపుడు చిలకలా!

ఆవిడకి మళ్ళీ జాలి ముంచుకొచ్చింది. పాపం, ఈ పురుక్కి తెలీదేమో నిన్నటిపురుక్కి పట్టిన గతి. ఈ నాలుగ్గోడల మధ్య ఇరుక్కుని అది ప్రాణాలతో బయట పడ్డం కల్ల. ఇన్నాళ్ళూ మనుషులకే ఉంటుందనుకుంది – ఇల్లూ, విద్యుత్ వెలుగుల కోసం తాపత్రయం. వీటికోసం పరుగులు మానవధర్మం అని. కానీ ఇప్పుడీ పురుగుసంతతిని చూస్తూంటే సృష్టిలో ఏజీవి అయినా అంతేనేమో అనిపిస్తోంది. తనబుర్రలో వెయ్యివాట్ల బల్బు వెలిగినట్టయింది ఆ క్షణంలో!

తనింక ఈ తగువులొదిలేసుకుని, ఇరుగూ పురుగులతో శాంతయుత సహజీవనం అవలింబించాలి. అంతే!






**THIS PAGE IS SPONSORED BY VENKAIAH DAMA**

# VENKAIAH DAMA MS PE. CLU. ChFC

143-02 45· AVE. FLUSHING, NY 11355
PHONE: (718) 886 4077 FAX: (718) 886 7007
PHONE®: (718) 762 7173 E-mail: venkaiah.dama@nmfn.com

**(In Financial Services since 1976)**



**TAX SAVINGS and/or DEFERRALS**

JOINT COMPLIFE INSURANCES
529 COLLEGE SAVINGS PLAN
FIXED & VARIABLE ANNUITIES
IRAS: REGULAR, ROTH, SEP, SIMPLE & NON-QUALIFIED
KEOGH & CORPORATE PENSION PLANS
REQUIRED MINIMUM DISTRIBUTIONS
FOUR WAYS TO REDUCE CAPTIAL GAIN TAXES

## పేదరికం

**కామేశ్వరి భమిడిపాటి**

పేదరికం పేదరికం
పెనుభూతం పేదరికం
మానవాళిని, దేశ ప్రగతిని
పట్టి పీడించు పెను భూతం,
అగమ్య గోచరం
అంధకారబంధురం,
కూడు గుడ్డ, గూటికి
కట కట లాడు దరిద్రం
పైకముకై క్షణ క్షణం కట కట, ప్రాకులాట

ఋణదాతలకై వెదుకులాట
ఆశ నిరాశలదోబూచులాట అంతరాలవేట
ఆశ ల ఆశయాల  పడుతూ లేస్తూ
బతికే బతుకు బాట
పేదరికం పేదరికం
పెనుభూతం పేదరికం
పిన్నాపెద్దల వైద్య సమస్యలు.
బిడ్డల విద్యా, వివాహ, సమస్య లెన్నో
అక్కరలెన్నోఅడుగడుగు

గండాలుగా కలవర పరచు
అవాంతరములై పీడించు,
పేదరికం పేదరికం
పెనుభూతం పేదరికం
కరవు కాటకములు, నిరుద్యోగం
సమస్యలు, క్రౌర్య చౌర్యాల దశ
ప్రగతికి గొడ్డలి పెట్టయి గోచరించు
పేదరికం పేదరికం
పెనుభూతం పేదరికం

---

"ఏంటీ వెధవ పని, అడుక్కునే వాడికెవరైనా రూపాయో, రెండో వేస్తారు. నువ్వు పది రూపాయలు వేశావేంటి?" కోపంగా అన్నడు భర్త. "నువ్వు అచ్చం రంభలా ఉన్నావు అన్నాడు వాడు. పాతికేళ్ళనుంచి కాపురం చేస్తున్నా ఎనాడైనా ఈ విషయం కనిపెట్టారా మీరు? ఒక్కసారి చూడగానే గ్రహించాడువాడు" అన్నిది కామేశ్వరి.

***

"ఏంటమ్మా ఇది? మీ కథల్లో దాదాపు ప్రతి పేరాలోనూ స్కూటర్ మలుపు తిరిగింది, కారు మలుపు తిరిగింది, అతను మలుపు తిరిగాడు లాంటి వాక్యాలు కనిపిస్తున్నయి?" రచయిత్రి సులోచనతో అన్నాడు ఎడిటర్.
"అదేంటి సార్.... కథల్లో ఎన్నో మలుపులుండాలని మీరే కదా అన్నారు?" అంది  సులోచన. (అంతర్జాలం నుంచి)

---


ARE YOU OR YOUR FAMILY MEMBERS SUFFERING FROM SEIZURES OR FITS?
HAVE YOU BEEN DIAGNOSED WITH EPILEPSY?
I CAN HELP.

**GAUTAMI K. RAO, MD**

**MEDICAL DIRECTOR, COMPREHENSIVE EPILEPSY UNIT**
**ASSISTANT PROFESSOR OF EPILEPSY**
**BOARD CERTIFIED NEUROLOGY**
**JFK NEUROSCIENCES INSTITUTE**
**EDISON, NJ 08818**
**732-321-7010**

**APPOINTMENTS AVAILABLE IMMEDIATELY.  CALL TODAY!**

We offer comprehensive epilepsy evaluations, at our LEVEL 4 epilepsy center, including state of the art neuroimaging, neuropsychological evaluations and epilepsy surgery.

HELP US TO HELP YOU CHANGE YOUR LIFE FOR THE BETTER
**LANGUAGES: TELEGU, HINDI, FRENCH, ENGLISH**

## అమెరికా సంబరాలు

**భారతి భావరాజు**

కొత్త సంవత్సరం 2012 మొదలయింది, కొత్త ఆశయాలు, కొత్త ఉద్దేశ్యాలని తలుచుకుంటూ జనవరి నెలంతా దగ్గర బంధువులు, స్నేహితులు, రోజుకో ముగ్గురికి నూతన సంవత్సర శుభాకాక్షల్నందిచాను. నా మొదటి ఆశయాన్ని అమలు పరచినందుకు నాకు నేనే గర్వపడ్డాను. ఆ 'ఫోను' స్నేహితురాళ్లల్లో ఒకరైన లక్ష్మిగారు, ఈ సంవత్సరం మా ఊరు, సిన్సినాటికి తప్పకుండా రావాలి మీరు అని ఆహ్వానించారు. ఆ పిలుపుకి ఎంతో సంతోషమని, వీలుని బట్టి వస్తామని మా వారి తరఫున కూడా చెప్పేసాను. ఎంతన్నా ఈ సంవత్సరానికి కుడా 52 శనివారాలు, 52 ఆదివారాలు ఉన్నాయన్న ధైర్యంతో.

ఇల్లా ఎన్నో సంవత్సరాలు ఎంతోమంది స్నేహితులకూ, బంధువులకూ ఎన్నోమాట్లు మాట ఇచ్చానేగాని వెళ్ళ లేకపోతున్నాననే బాధ వచ్చింది. అసలు అనుకున్న చోట్లకి వెళ్ళకపోవడానికి కారణాలేమిటా అని ఆలోచన మొదలయింది.

2011వ సంవత్సరంలో కనీసం ఆరు పుట్టినరోజు పార్టీలు (చంటిపిల్లల నుంచి పై వయస్సు వారిదాకా), నాలుగు వివాహ వార్షికోత్సవాలు, రెండు వివాహాలు, ఒక స్వీట్ సిక్స్టీన్ పార్టీ, అమ్మాయికి చీర కట్టించే వేడుక, అబ్బాయిల పంచ కట్టించే వేడుక, మూడు గ్రాడ్యుయేషన్ పార్టీలు, ఒక సీమంతం, ఒక పెళ్ళికూతురు ఫంక్షన్, ఒక పెళ్ళికొడుకు ఫంక్షన్, రెండు గృహప్రవేశాలు కి వెళ్ళాం నేనూ, మావారు మూడు పెళ్లి రిసెప్షన్స్ కెళ్ళి నూతన వధూవరులని ఆశీర్వదించాము.

ఇవేకాక, సంక్రాంతికి భోగిపళ్లు-బొమ్మలకొలువులు మూడు, మాఇంట్లో బంధుమిత్రులతో ఉగాది పండగ విందు. దసరా విందు వేడుకలతో బాటు నాలుగు బొమ్మలకొలువుల పేరంటాలు. మరి దీపావళి పండుగంటే నెలంతా పార్టీలు. మాఇంట్లో జరిపిన వినాయక చవితి, బంధు మిత్రులు చేసే సత్యన్నారాయణ వ్రతాలు మూడు. అప్పుడే అయిపోయనుకున్నారా... మేమింకా కొన్ని అమెరికన్ సెలెబ్రేషన్స్ కి హాజరయ్యాం. న్యూఇయర్ తో మొదలు, ఈస్టర్, మెమోరియల్ డే, జూలై 4th, లేబర్ డే, వెటరన్స్ డే, థాంక్స్ గివింగ్ డే, కాక క్రిస్టమస్ పండుగ రోజుల పేర్లతో వచ్చిన (మూడు/నాలుగు రోజుల) శెలవలలో భోజనాలకి, పార్టీలకి ఎవరింటికో వెళ్ళడమో, ఎవరో మా ఇంటికి రావడమో జరిగాయి.

తెలుగు కళా సమితి తో సంక్రాంతి, ఉగాది, దీపావళి, వేసవి వనభోజనాలు, మిగత సమావేశాలు కాక 4 సంగీత కచేరీలు, 2 ఆరంగేట్రాలకెళ్ళాం. సంవత్సరమంతా సరదాగా, సంతోషంగా సంబరాలతో గడిపాక, ఇన్నింటిలో పాలు పంచుకొన్నామంటే 52 శని, ఆదివారాల లెక్ఖ కొంతవరకు అర్ధమయింది,అసలు ఇవ్వాల్టి దాక మావారిమీద కొంత కోపం ఉన్నమాట నిజమే కాని, నాకు నచ్చిన సినిమాలు, షికార్లు, షాపింగ్, తీర్ధయాత్రలు, సైట్ సీయింగ్, వినోద యాత్రలకి మేము ఎందుకు వెళ్ళలేదా అన్న మాటకి నాకే జవాబు దొరికింది.

ఇంతలో, జరిగిపోయిన (2011) సంవత్సరము లో ఇండియా రెండు వారాలన్నా వెళ్ళి వుంటే(!) అనుకున్నాను. మూడు పెళ్ళిళ్ళు, ఒక ఉపనయనం, ఒక గృహప్రవేశం, కుటుంబంలో పెద్దలని కలవడం, మిగత బంధు మిత్రులని కలవడం, మా కుటుంబంతో తీర్ధయాత్ర, తెలుగు సినిమాలు, వైజాగ్ బీచ్ ఒడ్డున నడుస్తూ తినే పిడతకింద పప్పు, జగదంబ సర్కల్ దగ్గర షాపింగ్ గుర్తొచ్చి, వెళ్ళనందుకు నామీద నాకే జాలేసింది.

చివరకి, 2011 సంవత్సరంలో "అయ్యో" జాబితాలో మరికొన్ని గుర్తొస్తున్నాయి. చదవాలనుకొన్న పుస్తకాలు, పత్రికలు, దాటిపోయిన మంచి సినిమాలు, బ్రాడ్వే షోస్, కాన్సర్ట్స్, తప్పకుండా మనింటికి పిలవాలనుకొన్న స్నేహితులు, దారిలో అప్పుడప్పుడు కనబడే పాత స్నేహితులని కాఫీకన్నా పిలవ లేదేనన్న బాధ.

మరి లక్ష్మిగారూ, ఈ 2012 సంవత్సరం ఇప్పుడేగా మొదలయింది, ఇంకా 48 శనివారాలు, 48 ఆదివారాలు వున్నాయిగా! ఈసారి మీ వూరు వస్తాం అనే చిరు ఆశ రెప రేపలాడుతోంది ...

మీకందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు.

# గాయపడుతున్న నా జన్మస్థలం

వేమూరి క్రిష్ణమోహన్

సరదాగా, సంతోషంగా నేను నా ఫామిలీతో కలిసి న్యూయార్క్ విడిచి హైదరాబాదు చేరాను. మన సొంత ఊరికి వచ్చామన్న మా సంతోషానికి వంతపాటలాగా ఎయిర్ పోర్ట్ లో దిగిన వెంటనే సన్నటి దోమల నాదం చెవుల్లో మార్మోగింది. నాన్నా మిహిర్! మస్కిటో రిపెలెంట్ చర్మా నికి పట్టించు లేదా ఆకలి గొన్న పులుల్లాగా ఈ దోమలు మనల్ని కుడతాయి. ఇది మొదటి పూట అనుభవం. ఇహ దోమలకాటుకి చేతులు ఝుళిపిస్తూనే మా పెట్టెలు అందగానే అందరం బైటకి బయలుదేరాం.


ఇదో కథ. ఏమిటా అని ఆశ్చర్య పోకండి – మనదేశాన్ని నేను కించపరచాలని ప్రయత్నం చేయటం లేదు. నా అనుభ వాన్ని నాకున్న కొద్ది తెలుగు భాషా ప్రావీణ్యంతో కాగితం మీద పెట్టే ప్రయత్నం ఇది. గతుకుల రోడ్డు పోయే ప్రయాణీకులకు వేగం దుడుకును తగ్గించడానికి వచ్చే జంతువుల గుంపు. ఇదిలా ఉండగా మన నడుముకి పరీక్ష పెడుతున్నట్టు కొడంత స్పీడ్ బ్రేకర్లు, అవి కాస్తా కారుకి ఉండే నడుం అంటే షాక్ అబ్సార్బర్స్ లేదా సస్పెన్షన్ రాడ్ (equivalent to our spinal cord) ని విరిచిచేసినంత పని చేస్తున్నాయి.

ఇహ మనుష్యులే స్పీడు బ్రేకర్లుగా విచ్చల విడిగా నడిరోడ్డులో (బంద్ అనే పేరుతో) ఏదో ప్రళయం ముంచు కొచ్చినట్లు పరుగులెట్టటం. మనుష్యప్రవాహాన్ని చూసి చిన్నారి ఆదిత్య (మా మరదలి కొడుకు) ఆశ్చర్యంతో నోరు తెరిచి బిగ్గరగా "There are so many people Mummy" అని, "I want to live in India" అంటుంటే ఆ మాటలు విని ముచ్చట పడినా, లోలోపల "నాయనా! ముందుంది ముసళ్ళపండగ" అని అనుకుంటూ ప్రయాణం సాగించాం.

సన్నగా వానజల్లులు సాగి, రోడ్డు కొంచెం తడిసింది. భరతనాట్యం, కూచిపూడి, యితర నృత్యాలు ప్రపంచమంతా చాలా గొప్పగా ప్రదర్శించబడతాయి. ప్రపంచానికి తెలియని ఒక క్రొత్త భరత నృత్యం, గతుకులు, గుంటలు, దుమ్ము రేగిన (అక్కడక్కడ నీళ్ళ గుంటలు, మట్టి గుట్టలు, చెత్తతో నిండిన రోడ్లు) రహదారిలో ఆటోలో గాని, బస్సులో గాని, కారులో గాని ప్రయాణం చేయడం ఒక రకంగా డిస్కో డాన్స్. ఇంటికి చేరేక ఏకీలుకాకీలు విడిచి ఆర బెట్టవచ్చు. ఇంత జరిగింతరువాత "హమ్మయ్య" విశ్రాంతి పొందవచ్చు అనుకున్న సమయంలో తగుదునమ్మా అంటూ కరెంటు కోత. "ఒరే టార్చి లైటు ఎక్కడుందో చూడు" అంటూ లోపల నుంచి నాన్నగారి పిలుపు, కొవ్వొత్తి వెలిగించమని అమ్మ ఆదేశం ఇంకా చెవుల్లో మార్మోగుతూనే ఉంటాయి. చీకట్లో దో(మా)(ఈ)గా ల కాట్లు వాటి నుంచి తప్పుకునే ప్రయత్నంలో టపాసుల మోతలా చప్పట్లు దానికి సరిగా ఆగిన పంకాల స్థానం లో, విసన కర్రల ఊపుడు. ఇవన్నీ తలుచుకుంటూ ఈ పరిస్థితులు ఎప్పుడు మారుతాయా అనుకుంటూ నిద్రాదేవి ఒడిలోకి జారుకున్నాం.

ఒళ్ళు నొప్పులతో ప్రొద్దున్నే లేచిన నాకు పాలవాడి కేకతో తో నూతన దినం ప్రారంభం. ఎంత చెవులు మూసుకున్నా హోరెత్తించే వాహనాల మ్రోత, రైలుకూత, బిచ్చగాళ్ళ కచేరి, కూరగాయాలు అమ్ముకునే అమ్మి అరుపులు, మా యింటికి ఆనుకుని ఉన్న పక్కింట్లోంచి వివిధభారతి పాటలు, పిల్లల కేరింతలు, ఏడుపులు, పెద్దవాళ్ళ కేకలు, "నేనేం తక్కువ తిన్నానంటు" పక్కింటి కుక్క భౌభౌలు, గండు పిల్లి బెదిరింపు మ్యావులు. ఈ హడావుడిలో లో నాన్నగారు రేడియోలో సుప్రభాతం పెట్టారు.

రాత్రి ఆలస్యంగా నిద్రపుచ్చడంతో, ఇంత అలజడి ఉన్నా – నాకేం పట్టదన్నట్లు, మా ఐదేళ్ళ పుత్రరత్నం "మిహిర్" పడుకునే ఉన్నాడు. త్వరత్వరగా తయారై, నేను నా ప్రయాణం సాగించాను. మళ్ళీ రోడ్డున పడిన నాకు, ఆటో రిక్షా నాట్యం, స్పీడు బ్రేకర్ల కుదింపులు తప్పలేదు. ఎప్పుడో చిన్నప్పుడు చూసిన సినిమా సంభాషణ గుర్తుకొచ్చింది, "ప్రొద్దున్నే సూర్యుడు ఎర్రగా కూని అయినట్టు" న్నాడని, అంతటి సుందరమైన దృశ్యాన్ని క్రూరంగా వర్ణించినా, మన దేశం లో పరిస్థితులని చూస్తే, యిదేమి తప్పుకాదని పించింది. పోనీ క్రొత్తగా రోడ్డు వేశారు, వాహనాల




**Asalatha "Asha" Vikuntam**

Realtor Associate



**Community Expert**

**2005 Member of Mercer County Board of Realtors**

**Cranbury Resident since 1999**

**Marketing Specialist**

Century 21

**Abrams, Hutchinson & Associates**

**10 Schalks Crossing Road**
**Plainsboro, NJ 08536**
**609-750-7300**
**Cell Phone 732-470-4717**

రాకపోకలకి యిబ్బంది లేదు అని ఒక నిముషం అనుకుంటే, తొందర పడకు తమ్ముడు! మేం నగర పాలిక సంస్థ, మేం టెలిఫోన్ డిపార్టుమెంటు , మేం ఎలెక్ట్రిసిటీ డిపార్టుమెంటు, మేం ఆర్ అండ్ బి , ఇలా ఇంకెన్నో రాక్షస మృగాలు, సుందరమైన రహదారుల్ని చీల్చి, చెండాడి గోతులు పెట్టి, మళ్ళీ తృప్తిగా ఆ గుంటల్ని మట్టితో నింపేసి, మా పని మేం చేశాం, మీ పాట్లు మీవి అని తప్పించుకుంటారు.

ఈ గోతుల్లో పడకుండా తప్పించుకుని అమ్మయ్య అను కుంటే, వాన జల్లు ఒంటి మీద పడి ఉలిక్కిపడ్డాను. "ఇదేవిటి ఒక ప్రక్క చెమట లు కారుతూ, వేడి తట్టుకోలేని వాతావరణం ఇంకో పక్క నీటిజల్లు" అనే మాటలు పూర్తి చేసేలోగానే "ఓరి పిచ్చోడా!" అన్న సంబోధన విని, వెనక్కి తిరిగిగాను. మా రెండో అన్నయ్య నన్ను ఉద్దేశించి, "అది వాన జల్లు కాదు, నీళ్ళ పైపు బ్రద్దలై, కారి రోడ్డు మీద నిలిచిన నీళ్ళు వాహనాల జోరుకి, తారాజువ్వల్లాగా ఎగిరి మన మీద పడ్డాయి" అన్నాడు. నేను ఆశ్చర్యం తో నోరు తెలేస్తే, వాడే మళ్ళీ – " నోరు ముయ్యి. ఈ నీళ్ళు నోట్లో కెళ్ళితే మంచాన పడతావ్!" అన్నాడు.

అసలే చొక్కా మీద పడిన మట్టి నీళ్ళకి చిరాకు పడ్డానేమో, కాగితాల వర్షం కురవడం గమనించి, వెనక్కి తిరిగి చూసాను, ఏవిటా అని. అవి బస్సులో ప్రయాణం చేస్తున్న ఒక మానవుడు తను తిన్న తరువాత , రోడ్డు మొత్తం నా సొంతం అన్నట్టు అదొక చెత్తకుండీగా భావించి, హాయిగా చింపి పారేసిన కాయితాలు.

ఇంతలో మేము ప్రయాణిస్తున్న వాహనం స్తంభించింది. అక్కడే ఉన్న పోలీసు అధికారి, తాపీగా సిగరెట్టు పీలుస్తూ, ఇది రోజు జరిగేదే అన్నట్టు, మెదలకుండా ఉంటే, వాహనాలు మాత్రం, దోమల మల్లే అటు ఇటూ ప్రవాహంలాగా వెళ్ళుతూనే ఉన్నాయి. ఎటూ తోచని సమయంలో కారు తలుపు తెరవబోతే, ప్రక్కనే యింకొక కారు! ఎన్నో నిముషాల నిరీక్షణ తరువాత, ఎలాగో ఆ పద్మవ్యూహం నుంచి తప్పుకుని కారుని తోసుకుంటూ ఒకమూల చేరాం.

ఈ వ్యాసం తీరు చూసి నన్ను అపార్ధం చేసుకోకండి, నాకు మన జన్మస్థలం అంటే ఉన్న ప్రేమ ఇంతా అంతా కాదు. అలాంటి పవిత్రస్థలం క్రమంగా ఇన్ని విధాల క్రింది మెట్టుకి జారుతున్నదే అన్న తాపత్రయంతో ఆ భూమికి తిరిగి వెనుకటి భౌతిక ఔన్నత్యం రావాలని కోరుకుంటూ, అది దూరమయ్యిందే అన్న దిగులుతో వ్రాసిన వ్యాసం ఇది.


# Simhadri M Gupta MD

**Board Certified in Neurology since 1998**

**Trained at Mt Sinai Hospital, NY city**
**Subspecialty Neuromuscular disease**

Office Locations

2 Lincoln Highway, Suite 302
Edison, NJ 08820

81 Veronica Avenue, suite 201
Somerset, NJ

Telephone: 732-548-1770; 732-548-1778 Fax 732 548-1772

Languages: English, Telugu, Gujarati, Hindi, Kannada and other translations

**With Compliments from:**

COSMIC
Stone & Tile Distributors
475 Jersey Avenue, New Brunswick, NJ 08901
Tel: (732) 937 5400 Fax: (732) 937 6969 www.cosmicstone.com
**Wholesale distributors of:**
***Slabs & Tiles of granite, marble, onyx, crystal glass & engineered stone &***
***Tiles of polished or glazed porcelain, ceramic & concrete***

---

## సామెతలు-సమాధానాలు

**పద్మజ వక్కలగడ్డ, Monroe Twp, NJ**

- **ఆలస్యం అమృతం విషం.**

(మీకు స్పీడింగ్ టిక్కెట్ లు ఎన్ని వున్నాయెం?)

- **పెళ్ళికి వెళ్తూ పిల్లిని చంకలో పెట్టికెళ్ళి నట్లు.**

(పెళ్ళికి వస్తామని చెప్పిన తరువాత cat sitter busy అని చెప్పింది. ఎం చెయ్యాలి?)

- **ఇంగువ కట్టిన గుడ్డకి వాసన ఎక్కడికి పోతుంది?**

(Tide వేసి ఉతికితే తప్పకుండా పోతుంది.)

- **జుట్టు వున్నమ్మ ఏ కొప్పయి నా పెట్టచ్చు.**

(జుట్టు లేకపోతె ఏ విగ్గయ్యినా పెట్టచ్చు. )

- **దరిద్రుడి పెళ్ళికి వడగళ్ళ వాన.**

(లక్షాధికారి అయినా winter లో చేసుకుంటే snow పడొచ్చు.)

- **కుక్క కాటుకి చెప్పు దెబ్బ.**

(కుక్కకా? మనిషికా? )

- **పచ్చ కామెర్ల వాడికి లోకమంతా పచ్చగా కనపడినట్లు.**

(cooling glasses పెట్టుకుంటే లోకమంతా నల్లగా కనపడదా?)

- **పండిత పుత్రః – పరమ శుంఠః.**

(వాళ్ళకే తొందరగా professional growth వస్తుందిట )

- **రామేశ్వరం వెళ్ళినా శనేశ్వరం వదలనట్లు.**

(అమెరికా వచ్చినా చుట్టాల బెడద తప్పనట్లు)

- **కూర్చుని తింటే కొండలైనా కరుగుతయ్యి.**

(కూర్చుని తింటే శరిరం మాత్రం కొండలాగా తయారౌతుంది.)

- **బతికుంటే బలుసాకు తినవచ్చు.**

(పిజ్జా లో బర్గర్లో లో తినటానికి బతకాలికానీ, బలుసాకు తినటానికి బతకటమెందుకు? )

- **దేవుడు వరమిచ్చినా పూజారి వరమివ్వనట్లు.**

(క్లయింట్ కి నచ్చినా ఏజన్సీ కి నచ్చనట్లు)

- **తన కోపమే తన శత్రువు.**

(ఎదుటి వాళ్ళని కొడితే కొంప మునుగుతుంది)

- **నోటిలో వేలు పెడితే కొరకడు.**

(వేలేం రుచి? కలకండ పెట్టండి కొరుకుతాడు.)

---

“తనకు తొందరగా పెళ్ళి చెయ్యమని, లేకపోతే ఎవరితోనైనా లేచిపోతానని అమ్మాయి warning ఇచ్చిందండీ" విచారంగా చెప్పింది అన్నపూర్ణ. "అప్పుడే ఏం తొందర దాని పెళ్ళికి?" ఆశ్చర్యంగా అన్నాడు సహదేవరావు. "దానికి బట్టలుతుక్కోవడం చాలా శ్రమగా ఉందట" చెప్పింది అన్నపూర్ణ.

***

"ఏమిటి పిన్నిగారు అంతకోపంగా ఉన్నారు?" శ్యామలమ్మను అదిగింది వరమ్మ. "ఇవాళ ముచ్చటపడి బస్ స్టాండ్లో బరువు చూపే మెషీన్ ఎక్కి రూపాయి నాణెం వేస్తే....... ఒక్కసారే ఇద్దరు ఎక్కకూడదు అని వచ్చింది" కోపంగా అంది శ్యామలమ్మ. (అంతర్జాలం నుంచి)

# జానప్రస్థం

- డా. యేలూరిపాటి ఆంజనేయయశర్మ

ఇప్పటికే మనం చేస్తున్న మంచిపనులకు శాస్త్రీయతను అద్దటం ఈ వ్యాస ఉద్దేశ్యం. ముఖ్యంగా ముప్పై సంవత్సరాల క్రితమే వచ్చి, అమెరికాలో స్థిరపడ్డ పెద్దలను అభినందించటం వ్యాస సారాంశం.

కష్టమో నష్టమో తమ బంధుమిత్రులనందరినీ వదులుకుని, మనసును, మమతను అక్కడే అట్టేపెట్టి, శరీరాన్ని మాత్రం ఇక్కడికి తీసుకొచ్చి పడేసి, ఇక్కడికి అనుగుణంగా తమను తాము మలచుకొంటూ, ఇక్కడివారితో మమేకమౌతూ, తమ ప్రత్యేక అస్థిత్వాన్ని నిలుపుకుంటూ, ప్రస్తుతతరానికి రాచబాటను ఏర్పాటుచేసిన తరం అది.

నేడు laptop bag ని భుజాన వేసుకుని, hand luggage ని ఈడ్చుకొ స్తూ విమానాశ్రయాల్లో కనబడే ప్రతి IT ఇంజనీరూ నిర్భయంగా నవ్వుతూ, తుళ్ళుతూ అడుగు పెడుతున్నాడంటే కారణం మొదటితరం వలసజీవుల శ్రమఫలితమే. వారు ఈ దేశస్థులకు భారతీయుల శ్రమశక్తిని రుచి చూపించారు. ఓర్పునూ, నేర్పునూ కనపరిచారు. వినయాన్ని, మంచితనాన్నీ, క్రమశిక్షణను, భారతీయ జీవన విధానంగా పరిచయం చేశారు. ఆ పునాదిపై నేటి యువత భవనాన్ని నిర్మించి ఆస్వాదిస్తోంది.

నిజానికి పెద్దలపని అంతటితో పూర్తికాలేదు. తాము వేసిన బాటలో నడుస్తున్న నేటి తరం రాబోయే తరాలను నడిపించగలిగే నైతిక స్థైర్యాన్ని పెంపొందించుకునేలా చేయూతనిచ్చే పని మిగిలేవుంది.

దానికి మంత్రం – మార్గం జానప్రస్థం. అదే నేటి వానప్రస్థం.

"గృహస్థస్తు యదా పశ్యేత్ వలీపలితమాత్మన:।

అపత్య స్త్యైవ చాపత్యం తదారణ్యం సమాచరేత్॥"

గృహస్థు తన శరీరం ముడుతలు పడ్డప్పుడు, జుట్టు తెల్లబడ్డప్పుడు, తన సంతానం సంతానాన్ని పొందినప్పుడు ఇక అరణ్యాలకు వెళ్ళాలి - అని మనుస్మృతి. బాధ్యతలను నెరవేర్చిన తరువాత బాదరబందీ వదిలించుకోవాలని దీని సారాంశం. విద్యార్జన చేస్తూ, (భవిష్య జ్జీవితానికి అవసరమైన జ్ఞానాన్నీ, శక్తిని సముపార్జించుకుంటూ) బ్రహ్మచార్యాశ్రమాన్ని నిర్వర్తించి, భౌతిక సుఖాలను అనుభవిస్తూ, కౌటుంబిక, సామాజిక అవసరాలు తీరుస్తూ, బాధ్యతాయుతంగా గృహస్థాశ్రమాన్ని అధిగమించి, తరువాతి తరం చేతికి అందివచ్చి, తమ చేయూతను ఆశించకుండా, స్థిరమైన అడుగులు వేస్తున్నప్పుడు మెల్లగా తమ చేతి పట్టును విడచి, మొత్తం సమాజంకోసం రెండుచేతులూ చాచి అక్కున చేర్చుకోవడానికి సిద్ధపడే సమయమది. వానప్రస్థం.

పూర్వం వనాల్లోకి వెళ్ళేవారు కనుక, వానప్రస్థం. ఇప్పుడు జనాల్లోకి వెళ్ళాలి కనుక జానప్రస్థం.

వానప్రస్థం నిర్వహిస్తున్న రాజులవద్దకు కొడుకులు వచ్చి సందర్శించుకుని, సలహాలను పొందటం నాగానందం వంటి కథల్లో చదివాం. అనుభవజ్ఞులైన మొదటితరాలవారి సలహాలను అందిపుచ్చుకుంటూ, వినయంగా ముందుకు వెళుతూ, నేటి సమాజానికి నాయకత్వం వహించటం ఈనాటితరం వారికి అవసరం. వారికి నైతికంగా బలాన్ని, ముఖ్యంగా సమయాన్నిస్తూ, ఆదర్శంగా నిలవటం పెద్దవారి బాధ్యత.

ఆ బాధ్యతను నిర్వర్తించుకోవటానికి అనేక వేదికలున్నాయి. (అవి వారు ఏర్పాటుచేసుకోన్నవే). భారతదేశంలోని ప్రముఖులైన మఠాధిపతుల, పీఠాదిపతుల ఆశీస్సులతో, మార్గాదర్శనంతో నడుస్తున్న సంస్థలు, వ్యవస్థలు అనేకమున్నాయి. అవి చాలావరకు భారతదేశంలోని ఆయా మూలాలను ఆర్ధికంగా బలపరుస్తూ, నైతిక – ధార్మిక ఫలాలను అందుకొంటున్నాయి, ఆస్వాదిస్తున్నాయి.

ఆ ఫలాస్వాదనకు తరువాతి తరాన్ని సంసిద్ధం చేయవలసిన అవసరం ప్రస్తుతం ఎక్కువగా కనబడుతోంది. ఇప్పుడు నడుస్తున్న అనేక ధార్మిక – సామాజిక – సాంస్కృతిక - సారస్వత – కళారంగాల్లో ప్రస్తుత తరం భాగస్వామ్యం మరింత అవసరం. ముఖ్యంగా ఇక్కడ పుట్టిపెరిగిన పిల్లల్లో ప్రస్తుత తరంలో ఆయా వ్యవస్థలకు ఆయా రంగాలకు నాయకత్వం వహించే వారి సంఖ్య పెరగాలి.

కొత్తగా అమెరికా వస్తున్న ప్రస్తుతతరం భారతీయులకు, ఇక్కడ పుట్టిపెరిగిన ప్రస్తుతతరం అమెరికా భారతీయులకు ఉన్న భావవైవిధ్యాన్ని, జీవనవైవిధ్యాన్ని సమన్వయపరుస్తూ, కలగలిసిపోయే కార్యక్రమాల కల్పన అవసరం. అది చేయగలిగినవారు, చేయవలసినవారు ప్రస్తుత జానప్రస్థులే. వీరికి ఆచరణాత్మకమైన మార్గం కూడా మనువే నిర్దేశించాడు.

"స్వాధ్యాయే నిత్యయుక్త: స్యాత్, దాంతో మైత్ర: సమాహిత:।

దాతా నిత్యమనాదాతా, సర్వభూతానుకంపక:॥"

వానప్రస్థుడు తానూ అధ్యయనం చేసినదానితో (స్వాధ్యాయ జ్ఞానంతో) మమేకమౌతూ శీతోష్ణ సుఖదు:ఖాలకు అతీతంగా అందరితో స్నేహంగా ఉంటూ, ప్రతిఫలం ఆశించని దాతగా ఉంటూ, అందరికీ అనుగుణంగా ప్రతిస్పందిస్తూ ఉండాలి.

తానూ ఏ రంగంలో వృద్ధి చెందాడో, ఆరంగంలోని క్రొత్తవారికి తన అనుభవాలను పంచుతూ, తదితర రంగాల్లోనూ సహకరించవచ్చు. పైన చెప్పుకున్న ఆయా రంగాల్లో అనుబంధ వేదికలకు కారకుడూ కావచ్చు. వివిధ మైత్రీవేదికలు సృష్టించవచ్చు. యువకుల భావ వినిమయానికి తోడ్పడవచ్చు. స్వయంగా సమన్వయానికి సాధనం కావచ్చు. మనసుంటే మార్గముంటుంది. ఇదే ఆధునిక వానప్రస్థం – జానప్రస్థం.

---

## అంబరాన్ని తాకే సంబరాల సంక్రాంతి

**ఝాన్సీ యలమంచి**

పుష్యమాసం ఉత్తరాయణ పుణ్య మాసం
ముక్కోటి దేవతల నివాసం
ప్రకృతి పరవశం
సూర్యుని మకరరాశి ప్రవేశం
సంక్రాంతి ఆరభం
మసక చీకటిలో తొలికోడి పోలికేకతో
చలికాచుకునే భోగిమంటలు
మంచుతెరల మేలిముసుగులో
బాల భానుని నులివెచ్చని కిరణాలు
హేమంతానికి
శ్రీమతంగా
పూచే పూబంతులు
చేమంతులు
వేకువ జామున వినిపించే వేద మంత్రాలు
హరిదాసుల తుంబురు నాదాలు

ముత్యాల ముగ్గులతో మెరిసే ముంగిళ్ళు
ముద్దు గుమ్మలతో మురిసే
గుమ్మడిపూల గొబ్బిళ్ళు
గంటాసాయిబు గారడివాళ్ళ గణగణలు
గంగిరెద్దుల గంతులు జంగందేవర
దీవెనలు
ఊరంతా మేళతాళాలతో ఊరేగే దేముళ్ళు
ధాన్యరాసులరాకతో
ధనలక్ష్మికి గృహలక్ష్మిలు పొంగించే
పొంగళ్ళు
బోసినవ్వుల బోడిగుళ్ళకు
భోగినాడు పోసే భోగిపళ్లు
ఎగవేసే గాలిపటాలు
సాగిపోయే రైతన్నల ఏరువాకలు
బొమ్మల కొలువులు

పెద్దల పేరంటాళ్ళు
కమ్మని వంటలతో
బంధుజనాలతో నిండే లోగిళ్ళు
అత్తగారిళ్ళకు వెళ్ళే క్రొత్త అల్లుళ్ళు
ఆటపట్టించే మరదళ్ళు
విందులు పందేలకు పల్లెటూళ్లకు
పండుగకు వచ్చే పట్నపు సరదా
రాయుళ్ళు
మూడు రోజులు ముఖ్యమై
ముచ్చట్లు గొలిపే సందళ్ళు సంక్రాంతి
ప్రవాసాంధ్రులకు సైతం ఒక్క రోజులో
మధుర స్మృతులెన్నో ఆలపిస్తూ
పరవళ్ల తో
అంబరాన్ని తాకే
మన సంబరాల సంక్రాంతి.

# SIDDHENDRA

KUCHIPUDI ART ACADEMY

Artistic Director and Founder:

Guru Swathi Gundapuneedi

Locations:

- Edison, NJ
- Balaji Temple, Bridgewater, NJ
- Sri Guruvayurappan Temple, Morganville, NJ
- Kendell Park, NJ

**Contact Details:**

**Email: Kuchipudi_usa@yahoo.com**

**Phone: (732) 429 2948**

**Telugu Fine Arts Society (TFAS)**
**c/o, Vasant Naidu Tanna**
**287 Pinelli Drive**
**Piscataway, NJ 08854**

PRSRT STD
US Postage PAID
Permit #6
New Brunswick, NJ

**Return Service Requested**

*************************************************************************************



# *Shanthi Travel, Inc.*

194 Diamond Bridge Ave., Hawthorne, New Jersey 07506
Ph. 973-423-4444; FAX: 973-423-4459
Shanthitravel_99@yahoo.com

SATYAM SRIKONDA, PRESIDENT

Authorized ticket agent for all major airlines to
India, Europe, Asia and anywhere worldwide.

Full Service cruise, tours & travel service office -
part of American Express Travel Network of
1700 travel offices worldwide offering personalized attention.

Professional planning from beginning to end.
FEE-FREE AMERICAN EXPRESS TRAVELLERS CHECKS.
Comes with free passport and credit card replacement assistance.

Ask us about additional benefits and special prices available
for booking tours and cruises for American Express cardholders.
Experiences travel counselors to plan, assist and help
for group travel for families, reunions, and Continuing Education programs.
Hours:
Monday – Friday: 10 AM – 5 PM
Saturday: 10 AM – 12 Noon
For Emergencies Please Call:
973-423-4444 any time